APTEL 2009/31957
NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్: | ఆదివారం,02 నవంబర్ 2025 | సంపుటి : 17 | సంచిక : 64 | పేజీలు 12 | వెల : 5/-

## 3నుంచి మెట్రో వేళల్లో మార్పులు

హైదరాబాద్,నవంబర్ 1:ఈ నెల 3 నుంచి హైదరాబాద్ మెట్రో రైలు ప్రయాణ వేళల్లో మార్పులు చేసినట్టు ఆ సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11గంటల వరకు అన్ని టెర్మినల్స్‌లో అన్ని రోజుల్లో ప్రయాణ సదుపాయం ఉంటుందని మెట్రో రైలు యాజమాన్యం తెలిపింది. ప్రస్తుతం అమల్లో ఉన్న మెట్రో రైలు వేళలు గమనిస్తే.. సోమవారం నుంచి శుక్రవారం: ఉదయం 6 గంటల నుంచి రాత్రి 11.45 వరకు., శనివారం: ఉదయం 6గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు., ఆదివారం: ఉదయం 7 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు. సర్వీసులు అందుబాటులో ఉంటాయి.

## ఐదంతస్తుల అక్రమం..

**మియాపూర్‌లో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మించిన మేర హైడ్రా కూల్చివేతలు**

హైదరాబాద్: హైదరాబాద్ మియాపూర్‌లోని ఐదంతస్తుల అపార్ట్‌మెంట్‌లో ప్రభుత్వ భూమిని ఆక్రమించి కట్టిన మేర శనివారం హైడ్రా కూల్చి వేసింది. అమీన్‌పూర్‌లోని 337, 338 సర్వే నంబర్లలో హుడా అనుమతి పొందిన లేఅవుట్ ఉంది. అందులో 400 గజాల 126వ నంబరు ప్లాటును భాను కన్‌స్ట్రక్షన్స్ కొనుగోలు చేసింది. దాని వెనుక మియాపూర్ పరిధి సర్వే నంబరు 101లో ప్రభుత్వ భూములు ఉంటాయి. భాను కన్‌స్ట్రక్షన్ యజమానులు.. హుడా లేఅవుట్‌లోని ప్లాటును, మియాపూర్ సర్వే నం.101లోని 473 గజాల భూమిని కలిపి ప్రహరీ నిర్మించారు.

వివరాలు 2లో..



# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

**కెనడా, ఫ్రాన్స్ ప్రతినిధులకు సీఎం వినతి**

**హైదరాబాద్, నవంబర్1:** తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని కెనడా ప్రతినిధులని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. శని వారం రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవం త్‌రెడ్డితో కెనడా హైకమిషనర్ క్రిస్టోఫర్ కూటర్ బృందం సభ్యులు సమావేశం అయ్యా రు. ఈ భేటీలో ఐటీ, ఫార్మా, ఎయిర్‌స్పేస్, డిఫెన్స్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో కెనడాతో భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్ల డంపై చర్చించారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను కెనడా హైకమిష నర్‌కు వివరించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కెనడా హైకమిషనర్‌కి సీఎం విజ్ఞప్తి చేశారు. స్టార్టప్స్, ఎడ్యుకేషన్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌లోనూ పెట్టుబడుల పెట్టడానికి ముందుకు రావాలని సీఎం సూచించారు. ఈ సమావే శంలో కెనడా మినిస్టర్ ఎడ్ జాగర్, ట్రేడ్ కమిషనర్ విక్రమ్ జైన్, కారెన్, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణు వర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నా రు. అలాగే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఫ్రాన్స్ కాన్సులేట్ జనరల్ మార్క్ లామీ బృం దం మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యా రు. ఈ భేటీలో హైదరాబాద్‌లో ఫ్రాన్స్ ఆన్ గోయింగ్ ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిపై చర్చించారు. హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబ డులు పెట్టాలని ఫ్రాన్స్ బృంద సభ్యులని సీఎం కోరారు. హైదరాబాద్‌లో ఫ్రెంచ్ బ్యూ రో కార్యాలయాన్ని మరింత బలోపేతం చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఈ సమావే శంలో మోద్ మిక్వా, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, విష్ణువర్ధన్ రెడ్డి, అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో రాజకీయ శూన్యత

**రాజీనామా ఆమోదించాలని కోరుతా: కవిత**



'ఎమ్మెల్సీగా నా రాజీనామాను ఆమోదించాలని ఇప్పటికే కోరాను.. శాసన మండలి ఛైర్మన్‌ను ఒకటి, రెండు రోజుల్లో మళ్లీ కలిసి రాజీనామా ఆమోదించాలని కోరుతా' అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తెలిపారు. కరీంనగర్ జిల్లాలో రెండు రోజులపాటు నిర్వహించిన 'జనంబాట' కార్యక్రమం ముగిసిన అనంతరం శనివారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. 'స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా నేను చేసిన రాజీనామాను ఆమోదించకుండా కాంగ్రెస్ రాజకీయం చేస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వస్తాయో తెలియదు. రాష్ట్రంలో రాజకీయ శూన్యత ఉంది. ఇప్పుడు ప్రధాన పార్టీలన్నీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బిజీగా ఉన్నాయి. మొంథా తుపానుతో రైతులు నష్టపోయినా, వరంగల్ నీట మునిగినా పట్టించుకోవడంలేదు. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం హయాంలో 300 మందిని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వెయ్యి మంది ఆర్టీసీ కార్మికులను తొలగించారు. వారిని వెంటనే తీసుకోవాలి. జనంబాట పూర్తయిన అనంతరం కార్యాచరణ ప్రకటిస్తాం' అని చెప్పారు. సమావేశంలో జాగృతి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎల్.రూప్ సింగ్, జిల్లా అధ్యక్షుడు జి.హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రోహన్ బోపన్న ఆటకు గుడ్ బై

**ప్రొఫెషనల్ టెన్నిస్‌కు రిటైర్మెంట్**

భారత టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న ప్రొఫెషనల్ ఆటకు గుడ్‌బై చెప్పేశాడు. ఈ మేరకు తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో పేర్కొన్నాడు. సుదీర్ఘమైన కెరీర్‌లో తనకు సహకరించిన వాళ్లందరికీ, కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపాడు. ఆయనకు స్టార్ అథ్లెట్లు సానియా మీర్జా, పీవీ సింధు శుభాకాంక్షలు తెలిపారు. 2002లో అరంగేట్రం చేసిన బోపన్న దాదాపు రెండు దశాబ్దాలకు పైగా టెన్నిస్‌లో అనేక టోర్నమెంట్‌ల్లో ఆడాడు. కాగా, 45ఏళ్ల బోపన్న భారత్ తరఫున గతేడాదే తరఫున రిటైర్మెంట్ ప్రకటించినా, ఇప్పటిదాకా ప్రొఫెషనల్ గ్రాండ్‌స్లామ్ అలాగే ATP టోర్నీల్లో కొనసాగాడు.

## కుభీరులో టోకెన్ల పంపిణీలో తోపులాట

**ఇద్దరు మహిళా రైతులకు గాయాలు**

నిర్మల్ జిల్లా కుభీరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో శనివారం సోయా కొనుగోళ్ల కోసం చేపట్టిన టోకెన్ల పంపిణీలో తోపులాట జరిగింది. ఇందులో ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. టోకెన్ల కోసం రైతులు వేకువజామున సంఘం కార్యాలయానికి చేరుకున్నారు. వరుసలో చెప్పులు, రాళ్లు పెట్టారు. కార్యాలయం తెరవగానే పెద్దసంఖ్యలో బారులు తీరారు. అధికారులు టోకెన్లకు అవసరమైన పత్రాలు తీసుకునే క్రమంలో తోపులాట జరిగింది. దీంతో గచ్చుపై నుంచి కిందపడటంతో కుభీరుకు చెందిన బత్తిని చంద్రబాయి, పార్డి(కె) గ్రామానికి చెందిన శానే లక్ష్మీబాయిలు గాయపడ్డారు. పలువురు రైతులు స్వల్పంగా గాయపడ్డారు. ఎస్సై కృష్ణారెడ్డి పరిస్థితిని చక్కదిద్దారు. అనంతరం పీఏసీఎస్ సీఈఓ క్రాంతికుమార్, సిబ్బంది రైతులకు టోకెన్లు జారీ చేశారు.









# గుండె ఘోష

**శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ వేంకటేశ్వరస్వామి ఆలయంలో తొక్కిసలాట**

## 9 మంది మృతి.. 25 మందికి తీవ్ర గాయాలు

**మృతుల్లో ఎనిమిది మంది మహిళలు, బాలుడు**

**కార్తిక ఏకాదశి సందర్భంగా 15వేల మంది రాక**

**వెళ్లడానికి, తిరిగి రావడానికి ఒకటే దారి కావడంతో ప్రమాదం**



శ్రీకాకుళం జిల్లాలో ఘోర విషాదం జరిగింది. కాశీబుగ్గలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం జరిగిన తొక్కిసలాటలో తొమ్మిది మంది మరణించగా, 25 మంది తీవ్రంగా గాయపడ్డారు. మృతుల్లో ఎనిమిది మంది మహిళలు, ఓ బాలుడు ఉన్నారు. కార్తిక ఏకాదశి సందర్భంగా స్వామి దర్శనానికి భక్తులు పోటెత్తడంతో ఉదయం నుంచి ఆలయం కిటకిటలాడింది. భక్తులంతా ఒకేసారి ఆలయంలోకి ప్రవేశించే క్రమంలో ఉదయం 11.45 గంటలకు తోపులాట జరిగి.. అది తొక్కిసలాటకు దారితీసింది.హరిముకుంద పండా అనే వ్యక్తి నిర్మించిన ఈ ఆలయాన్ని నాలుగు నెలల కిందటే ప్రారంభించారు. ఇప్పటివరకు ఏరోజూ 2వేలకు మించి భక్తులు రాలేదు. మంచిరోజు అన్న భావనతో ఒక్కసారిగా 15వేల మందికిపైగా తరలివచ్చారు.ఆలయంలోకి వెళ్లడానికి, తిరిగి రావడానికి 12 అడుగుల మెట్ల మార్గమే ఉంది. అక్కడ స్టీల్ రెయిలింగ్ ఏర్పాటుచేశారు. వెళ్లేవారు, బయటకు వచ్చేవారి తాకిడి తట్టుకోలేక రెయిలింగ్ విరిగిపోయింది. దాంతో మెట్లపై నుంచి భక్తులు ఒకరిపై ఒకరు పడిపోయారు. పడిపోయిన రెయిలింగ్ కింద కొందరు

-మిగతా 2లో

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ తోక కట్ చేయడం ఖాయం

**అహనాపెళ్లంట తరహాలో రేవంత్ పాలన**

**ఇచ్చిన హామీలు తుంగలో తొక్కిన నేతలు**

**మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్**



హైదరాబాద్,నవంబర్ 1: అహానా పెళ్లంట సినిమా తరహాలో రాష్ట్రంలో పరిస్థితులు ఉన్నాయని.. కోడిని వేలాడదీసి పచ్చడి మెతుకులు పెడతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.రేవంత్ రెడ్డికి పదవి ఇచ్చిందే ప్రజలు అని.. అది మర్చిపోయి రాజులా ఫీలవుతున్నారని విమర్శించారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ తోక కత్తరించేందుకు రెడీగా ఉన్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారని అన్నారు. అసలు కాంగ్రెస్‌కు ప్రజలు ఎందుకు ఓటేయాలని ప్రశ్నించారు. తెలంగాణ టీడీపీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ నాయుడు.. ఆయన సతీమణి, టీడీపీ నాయకురాలు సుజాతతో పాటు పలువురు నేతలు శనివారం నాడు గులాబీ పార్టీలో చేరారు. పెద్దఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆ నేతలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు కేటీఆర్. వేసిన నామినేషన్ విత్‌డ్రా చేసుకొని మరీ బీఆర్ఎస్‌కు సపోర్ట్ చేస్తున్న ప్రవీణ్‌కు ఆయన అభినందనలు తెలియజేశారు. శ్రీనివాస్ నాయుడు చాలా కాలం నుంచి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని.. ఐదేళ్ల కిందటే రావాల్సిన నాయకుడు ఇప్పుడు వచ్చారని అన్నారు. మన పార్టీ నుంచి గెలిచి మేయర్

-మిగతా 2లో

## మహిళల వన్డే ప్రపంచకప్ తుది పోరు నేడే

**దక్షిణాఫ్రికాతో భారత్ ఢీ**

**తొలి టైటిల్ కోసం ఇరు జట్ల తహతహ**



తుది జట్లు (అంచనా)...
భారత్: స్మృతి, షెఫాలి, జెమీమా, హర్మన్‌ప్రీత్ (కెప్టెన్), దీప్తి, రిచా, అమన్‌జ్యోత్, స్నేహ్/రాధ, శ్రీచరణి, క్రాంతి, రేణుక
దక్షిణాఫ్రికా: లారా వోల్వార్ట్ (కెప్టెన్), తజ్మిన్ బ్రిట్స్, అనెకె బోష్, సున్ లుజ్, మరిజేన్ కాప్, సినాలో జఫ్టా, అనెరీ డెర్క్‌సెన్, క్లో ట్రయాన్, నదైన్ డిక్లెర్క్, ఖకా, ఎంలబా

ప్రపంచకప్ అత్యున్నత టోర్నీ. అది అందుకోవడం క్రీడాకారుల కల. కానీ భారత మహిళల క్రికెట్లో ఎవ్వరికీ ఇప్పటిదాకా ఆ కల నెరవేరలేదు. ఇప్పుడు ఓ అద్భుత అవకాశం హర్మన్‌ప్రీత్ సేన ముందు నిలిచింది. ఆస్ట్రేలియాతో సెమీఫైనల్లో అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఈ జట్టు.. ఆ ఉత్సాహంలో ఆదివారం దక్షిణాఫ్రికాతో ఫైనల్‌కు సిద్ధమైంది.

**వర్షం పడితే..**

ముంబయిలో కొన్ని రోజులుగా వర్షం పడుతోంది. ఆదివారం మ్యాచ్‌కు కూడా వర్షం ముప్పుంది. సాయంత్రం పూట వరుణుడు పలకరించవచ్చు. ఫైనల్‌కు రిజర్వ్ డే ఉంది. వర్షం వల్ల మ్యాచ్ రద్దయితే తర్వాతి రోజు నిర్వహిస్తారు. ఆట ఎక్కడ ఆగిందో అక్కడి నుంచి కొనసాగిస్తారు.

## పాక్‌కు అనుకూలంగా సిఎం వ్యాఖ్యలు

**కాంగ్రెస్‌ంది ముందునుంచీ ఇదే ధోరణి**

**ఎక్స్ వేదికగా మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



**హైదరాబాద్,నవంబర్ 1:** పాకిస్థాన్ మీద కాంగ్రెస్ పార్టీ ప్రేమ, అభిమానం అజరామరమని.. గురువు నుంచి శిష్యుడి దాకా అదే వ్యామోహం అంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. ఈమేరకు కాంగ్రెస్ పార్టీపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి స్పందిస్తూ.. సర్జికల్ స్ట్రైక్స్, ఆపరేషన్ సింధూర్‌ను చులకన చేస్తూ భారతీయ సైనికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం కాంగ్రెస్ పార్టీకి అలవాటుగా మారిపోయిందని మండిపడ్డారు. పాకిస్థాన్‌కు మద్దతుగా మాట్లాడుతూ భారత ఆర్మీని అగౌరవ పరుస్తున్నామనే సోయి లేకుండా కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడటం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్ వైపుకు స్టాండ్ తీసుకొని శత్రుదేశం భాషలో మాట్లాడుతూ శత్రువుల మాటలను సిగ్గు లేకుండా వల్లెవేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రాజ్యాంగబద్ధ హోదాలో ఉండి కూడా నిజానిజాలు తెలియకుండా, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ముఖ్యమంత్రికి తెలియని విషయం ఏంటంటే.. పాకిస్థాన్ భూభాగంలో దాక్కున్న ఉగ్రవాదులను, వారి స్థావరాలను భారత గైడెడ్ క్షిపణులు విజయవంతంగా మట్టుబెట్టాయని.. 11 ఎయిర్ బేస్‌లను పూర్తిగా ధ్వంసం చేశాయన్నారు. ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నాయకులు ముందు ఈ విషయాలను తెలుసుకుని మాట్లాడాలని కిషన్ రెడ్డి హితవుపలికారు.

# ఐదంతస్తుల అక్రమం..

## మియాపూర్‌లో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి నిర్మించిన మేర హైడ్రా కూల్చివేతలు



హైదరాబాద్: హైదరాబాద్ మియాపూర్‌లోని ఐదంతస్తుల అపార్ట్‌మెంట్‌లో ప్రభుత్వ భూమిని ఆక్రమించి కట్టిన మేర శనివారం హైడ్రా కూల్చి వేసింది. అమీన్‌పూర్‌లోని 337, 338 సర్వే నంబర్లలో హుడా అనుమతి పొందిన లేఅవుట్ ఉంది. అందులో 400 గజాల 126వ నంబరు ప్లాటును భాను కన్‌స్ట్రక్షన్స్ కొనుగోలు చేసింది. దాని వెనుక మియాపూర్ పరిధి సర్వే నంబరు 101లో ప్రభుత్వ భూములు ఉంటాయి. భాను కన్‌స్ట్రక్షన్ యజమానులు.. హుడా లేఅవుట్‌లోని ప్లాటును, మియాపూర్ సర్వే నం.101లోని 473 గజాల భూమిని కలిపి ప్రహరీ నిర్మించారు. 2014లోనే ఎల్‌ఆర్‌ఎస్ పూర్తయినట్లు నకిలీ పత్రాలు సృష్టించి, నకిలీ డీడీలు తయారు చేసి అమీన్‌పూర్ మున్సిపాలిటీ నుంచి నిర్మాణ అనుమతులు తీసుకున్నారు. అక్రమంగా ఐదంతస్తుల భవనాన్ని నిర్మించడంతో స్థానికుల నుంచి మున్సిపాలిటీకి ఫిర్యాదు వెళ్లింది. మున్సిపాలిటీ అధికారులు అనుమతులు రద్దు చేశారు. హెచ్‌ఎండీఏ అధికారులు నోటీసులు ఇచ్చారు. పోలీస్ స్టేషన్‌లో కేసు సైతం నమోదైంది. అయినా నిర్మాణ పనులు ఆగలేదు. గృహ ప్రవేశమే తరువాయి అనుకున్న సందర్భంలో.. హెచ్‌ఎండీఏ, మున్సిపాలిటీల ఫిర్యాదుతో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అక్రమ నిర్మాణంపై దృష్టిసారించారు. క్షేత్రస్థాయిలో హైడ్రా, రెవెన్యూ, హెచ్‌ఎండీఏ, అమీన్‌పూర్ మున్సిపాలిటీ అధికారులు సర్వే చేపట్టగా.. సర్కారు భూమిలోకి అపార్ట్‌మెంట్ చొచ్చుకొచ్చినట్లు తేలింది. జేసీబీతో కూల్చితే భవన సముదాయమంతా కుప్పకూలుతుందని.. హైడ్రాలిక్ కాంక్రీట్ క్రషర్ పరికరంతో కూడిన భారీ యంత్రం సాయంతో ప్రభుత్వ భూమిలో నిర్మించిన 10 3బీహెచ్‌కే, 5 2బీహెచ్‌కేలను నేలమట్టం చేశారు.

# కృత్రిమ మేధ ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాదు

### మానవమేధస్సుకు అది సరితగేది కానేకాదు

**సామాజిక మాధ్యమాల్లో విద్వేషపూరిత ప్రచారం తగదు**
**రాజ్యాంగ విలువలను కాపాడే క్రమంలో ఒత్తిళ్లు ఎదుర్కొంటున్న న్యాయమూర్తులు**
**అమరావతి రాజధాని రైతుల పోరాటం అద్వితీయం**
**విట్ స్నాతకోత్సవంలో విశ్రాంత జస్టిస్ ఎన్‌వి రమణ**

అమరావతి,నవంబర్ 1: కృత్రిమ మేధ వంటి సాంకేతికత అందుబాటులోకి వచ్చినా, మానవ మేధస్సుకు ప్రత్యామ్నాయం కాదని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అభిప్రాయపడ్డారు. సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న విద్వేషపూరిత ప్రచారంపై ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ విలువలను కాపాడే క్రమంలో న్యాయమూర్తులు ఒత్తిళ్లు, వేధింపులు ఎదుర్కొన్నారని... కొందరు బదిలీ అయ్యారని, సంబంధం లేకపోయినా రాజకీయ కుట్రలకు బలయ్యారని ఆవేదన వెలిబుచ్చారు. బాధ్యతగా పని చేయటం కూడా కొన్నిసార్లు వ్యక్తిగతమైన బాధగా మిగిలిపోతుందన్నారు. రాజధాని అమరావతి కోసం పోరాటం చేసిన రైతులకు న్యాయం చేసే క్రమంలో న్యాయమూర్తులు కూడా ఇబ్బందులకు గురయ్యారని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. అలాంటి క్లిష్ట సందర్భాల్లో న్యాయమూర్తులు, న్యాయవాదులు రాజ్యాంగానికి అనుగుణంగా పనిచేశారని గుర్తు చేశారు. అమరావతిలోని విట్ యూనివర్సిటీ ఐదో స్నాతకోత్సవంలో పాల్గొన్న జస్టిస్ ఎన్వీ రమణ .. యూనివర్సిటీలో చదివి ప్రతిభ చూపిన విద్యార్థులకు పతకాలు, పట్టాలు అందజేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కృత్రిమ మేధ వంటి సాంకేతికత మనుషులకు ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాబోదని అభిప్రాయపడ్డారు. ఎంఐటీ తాజా అధ్యయనం ప్రకారం, జనరేటివ్ ఏఐను తమ వ్యాపారాల్లో ప్రవేశపెట్టిన సంస్థల్లో 95 శాతం విఫలమయ్యాయని.. 5 శాతం సంస్థలు మాత్రమే ఆదాయం పెంచుకున్నాయని తెలిపారు. కృత్రిమ మేధస్సు అనేది మానవ మేధస్సుకు ఒక సాధనం మాత్రమేనని స్పష్టం చేశారు. పూర్తిగా ఏఐ మీద ఆధారపడితే మానవ ఆలోచనా శక్తిని కోల్పోతామన్నారు. కృత్రిమ మేధస్సును భావోద్వేగాలతో సమతుల్యం చేయకుంటే మానవ జీవితం, గౌరవం కూడా వస్తువులా మారిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇక




రాజధాని అమరావతి గురించి మాట్లాడుతూ..కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతి ప్రాంతమంతా తనకు పరిచయమేనని.. దేశంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో కృష్ణా నదిలో ఉన్న దీవుల్లో రహస్య సమావేశాలు నిర్వహించిన విషయం గుర్తు చేసుకున్నారు. ఈ గడ్డ తనను ఎంతగానో ప్రభావితం చేసిందని, ఎన్నో పాఠాలు నేర్పిందని... ఇక్కడి ప్రజల నుంచి ఎప్పుడూ స్ఫూర్తి పొందుతానని తెలిపారు. రాజధానిని నిలబెట్టుకోవటం కోసం ఈ ప్రాంత రైతులు చేసిన పోరాటాన్ని జస్టిస్ రమణ ప్రత్యేకంగా ప్రస్తావించారు. వారసత్వంగా వచ్చిన భూమిని రాజధాని కోసం త్యాగం చేసిన రైతులు... అప్పటి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం కారణంగా రో÷-డడెక్కారని, పోరాటంలో కొందరు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అమరావతి వీధుల్లో జరిగిన ఉద్యమం స్వాతంత్య్రం తర్వాత దక్షిణ భారతదేశంలో జరిగిన అతి పెద్ద, సుదీర్ఘ పోరాటమని అభివర్ణించారు. ప్రభుత్వ యంత్రాంగాల నుంచి ఒత్తిళ్లు వచ్చినా ఓర్పు, సహనం, నిబద్ధతతో వెనుకడుగు వేయని అమరావతి రైతుల ధైర్యానికి వందనం చేస్తున్నట్లు చెప్పారు. న్యాయవ్యవస్థపై నమ్మకం ఉంచిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. పాలన అనేది నిరంతర పక్రియ అని, అధికారం మారినప్పుడు విధానాల్ని మార్చటం తప్పని జస్టిస్ రమణ స్పష్టం చేశారు. అలా చేస్తే వృద్ధి ఆగిపోవటంతో పాటు ప్రజలు ఇబ్బందులు పడతారని తెలిపారు. అధికార వ్యవస్థను ప్రతీకార రాజకీయాల కోసం ఉపయోగించకూడదని వ్యాఖ్యానించారు. దేశంలో న్యాయపాలన ఉన్నప్పుడు మాత్రమే అభివృద్ధి సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అమరావతిలో జరుగుతున్న అభివృద్ధి, క్వాంటం టెక్నాలజీ వంటి అంశాలపైనా జస్టిస్ రమణ మాట్లాడారు. విట్ వంటి సంస్థలు కూడా గత ఐదేళ్లు ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాయని తెలిపారు. నేటి సమాచార యుగంలో సైతం ఖచ్చితమైన సమాచారం పొందడం కష్టంగా మారిందని వ్యాఖ్యానించారు. వార్తల వక్రీకరణ, పార్టీలకు అనుగుణంగా పనిచేసే మీడియా ప్రజాస్వామ్యానికి హానికరమన్నారు. స్వేచ్ఛ పేరుతో సామాజిక మాధ్యమాల్లో ప్రతి అంశాన్ని ట్రోల్ చేయటం, విద్వేషపూరిత వ్యాఖ్యలు చేయటం, మానసిక వేదనకు గురిచేయటం సరికాదన్నారు. సమాచార సృష్టి పేరుతో అత్యల్ప స్థాయికి దిగజారిపోయామని ఆవేదన వెలిబుచ్చారు. సోషల్ మీడియాకు బానిసలైన వారు డిజిటల్ ప్రపంచం నుంచి బయటకు రాలేకపోతున్నారన్నారు. కంటెంట్ నిజస్వరూపం ఇప్పుడు సమస్యగా మారిందని... ఫోటోలు, వీడియోలు మార్ఫింగ్ చేయటం, డీప్ ఫేక్ వంటి సమస్యలు వస్తున్నాయని తెలిపారు.

# దేశ బలోపేతానికి యువతదే బాధ్యత

### వేమన వర్సిటీ విద్యార్థులతో వెంకయ్యనాయుడు

**కడప,నవంబర్ 1:** నేటి యువత దేశాభివృద్ధికి కార్యోన్ముఖులు కావాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనా యుడు వ్యాఖ్యానించారు. కడప జిల్లాలోని యోగివేమన విశ్వవిద్యాలయం విద్యార్థులతో ఆయన కాసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూనివర్సిటీ విద్యార్థులతో ముచ్చటించడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. దేశం బలోపేతం కావాలంటే, యువత తమలో ఉన్న శక్తి సామర్థ్యాలను గుర్తించి, వాటిని సద్వినియోగం చేసుకోవడం అత్యవసరమని చెప్పారు. మన మహనీయులు, ముఖ్యంగా నవభారత నిర్మాత సర్దార్ పటేల్ వంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. యువత తమ వ్యక్తిత్వాన్ని మెరుగ్గా తీర్చిదిద్దుకోవడానికి, యోగి వేమన బోధనలు మార్గదర్శకాలని పేర్కొన్నారు. సరళమైన పదాలతో పద్యాల ద్వారా ఆయన బోధించిన జీవిత సత్యాలను ఆకళింపు చేసుకుంటే ఉన్నతమైన వ్యక్తి త్వం రూపుదిద్దుకుంటుందని దిశానిర్దేశర చేశారు. యువత మాతృభాష, భారతీయ సంస్కృతికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కాగా ఇవాళ ఆయన కడపకు చేరుకున్నారు. ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ జేసీ అదితి సింగ్, అదనపు ఎస్పీ ప్రకాష్ బాబు ఆయనకు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. కాసేపు విశ్రాంతి తీసుకున్న తరువాత యూనివర్సిటీకి చేరుకొని విద్యార్థులతో మాట్లాడారు.

# అహనా పెళ్ళంట సీన్ బిఆర్‌ఎస్‌దే

**నిరుద్యోగులకు ఆశ చూపి పదేళ్ళు భోగం**
**ఐదేళ్లు మహిళా మంత్రి లేకుండా నడిపిన చరిత్ర**
**బిఆర్‌ఎస్,బిజెపిలది లోపాయకారి ఒప్పందం**
**కెటిఆర్ వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చిన పిసిసి చీఫ్**

**హైదరాబాద్:** అహనా పెళ్ళంట మాట బీఆర్ఎస్ పార్టీకి సరిగ్గా సరిపోతుందని కౌంటర్ టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇచ్చారు.సినిమాలో మాదిరి కోడిని వేలాడదీసి ఆశ చూపినట్లు నిరుద్యోగులకు ఉద్యోగాల ఆశ చూపి.. కేబినెట్‌లో ఐదేళ్లు మహిళా మంత్రి లేకుండా ప్రభుత్వం నడిపిన నీచ చరిత్ర బీఆర్ఎస్ పార్టీది అని దుయ్యబట్టారు. ఈమేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా స్పందించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్లేనని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌తో లోపాయికారి ఒప్పందంలో భాగంగానే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని ఘాటు వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 8 సీట్లు గెలవడానికి బీఆర్ఎస్ సహకరించిందని ఆరోపించించారు. ఈ మేరకు మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ రుణం తీర్చుకోవడానికి బీజేపీ ప్రాధాన్యత లేని అభ్యర్థిని నిలబెట్టిందని దుయ్యబట్టారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రతి నిర్ణయంలో గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ పాత్ర ఉందని ఆరోపించారు. రాష్ట్రపతి అధ్యక్ష పదవిని నుంచి మొదలుకొని ట్రిపుల్ తలాక్ వరకు బీజేపీకి కేసీఆర్ మద్దతు ఇచ్చారని అన్నారు. డబ్బుతో ఓట్లను కొలవడమనేది అనైతిక చర్య అని పేర్కొన్నారు. కాంగ్రెస్ వాళ్ళు ఇచ్చే రూ.5 వేలు తీసుకోండి.. బీఆర్ఎస్ పార్టీకి ఓటేయండి? అంటూ కేటీఆర్ మాట్లాడటం ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే చర్యగా పేర్కొన్నారు. ఎలక్షన్ కమిషన్ తక్షణమే కేటీఆర్ పై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మెజార్టీ అమలు చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేసి ఓట్లు అడుగుతుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రం వస్తే ఉద్యోగాలు వస్తాయని అమాయకులైన నిరుద్యోగులను బలిగొన్న చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని ఫైర్ అయ్యారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబంలో వారికి మాత్రమే ఉద్యోగాలు వచ్చాయని మండిపడ్డారు.బీజేపీ, బీఆర్ఎస్ రెండూ ఒకటేనని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గత ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ సాయం చేసిందని.. ఆ రుణాన్ని బీజేపీ ఇప్పుడు తీర్చుకుంటుందని ఆరోపించారు. అందుకే జూబ్లీహిల్స్ ఎన్నికలో బీజేపీ డమ్మీ క్యాండిడేట్ ను పెట్టిందని విమర్శించారు. యూసుఫ్ గూడలో ఏర్పాటు చేసిన మీటింగ్‌లో ఆయన బీజేపీ, బీఆర్ఎస్ పై తీవ్ర విమర్శలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఫేక్ హామీలతో మోసం చేసిందని అన్నారు. ఎంతమందికి రేషన్ కార్డులు ఇచ్చారో చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 4 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పారు. ఐదేండ్లు మీ మంత్రి వర్గంలో మహిళా మంత్రి ఎందుకు లేరో చెప్పాలని ప్రశ్నించారు. రెండు పార్టీల మధ్య ఉన్న లోపాయి కారి ఒప్పందంతోనే బీజేపీ డమ్మీ అభ్యర్థిని పెట్టిందని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పిస్తే విమర్శిచడేంటని మండిపడ్డారు.



# హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం

**హైదరాబాద్:** రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 23 నెలలు పూర్తవుతున్నా ఎన్నికల్లో ఆరు గ్యారంటీల పేరుతో ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని, కాంగ్రెస్‌ది అభయ హస్తం కాదని.. భస్మాసుర హస్తమని భాజపా నేతలు మండిపడ్డారు. ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్‌కు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. శనివారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో కాంగ్రెస్ హామీలపై భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు.. ఎంపీలు రఘునందన్‌రావు, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, గోడం నగేశ్, ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, పాయల్ శంకర్, ఎమ్మెల్సీలు మల్క కొమరయ్య, అంజిరెడ్డిలతో కలిసి ఛార్జ్‌షీట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడారు. "కాంగ్రెస్ పార్టీ 2023 ఎన్నికల ముందు విడుదల చేసిన 60 పేజీల మ్యానిఫెస్టోలో 420 హామీలు, 13 ముఖ్య వాగ్దానాలు, 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పింది. కానీ రెండేళ్లు గడుస్తున్నా ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా కాంగ్రెస్ సర్కారు కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల దారిలో నడుస్తోంది.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ తోక కట్ చేయడం ఖాయం

› మొదటి పేజీ తరువాయి

అయిన వ్యక్తి ఇప్పుడు అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డే ఏ పనులు చేయట్లేదని.. ఇక మేయర్ మనకు ఏం పనులు చేస్తుందని దుయ్యబట్టారు. ఆడబిడ్డలకు తులం బంగారం ఇస్తామని గ్యారెంటీ కార్డులు ఇచ్చి అరచేతిలో స్వర్గం చూపించారని ÷ర్ అయ్యారు. ఆడబిడ్డ పెళ్లికి కేసీఆర్ లక్ష రూపాయలు ఇస్తే.. తులం బంగారం కూడా ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మాట తప్పారని అన్నారు. ఇప్పుడు తులం బంగారం ఇవ్వకపోగా.. మెడలో గొలుసు కూడా లాక్కెళు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫ్రీ బస్ ఇస్తున్నామని చెప్పి భార్యకి ఫ్రీ ఇచ్చి.. భర్త నుంచి డబుల్ ఛార్జీలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను కేసీఆర్ అమలు చేశారని.. అలాగే కేసీఆర్ కిట్ ఇచ్చారని కొనియాడారు. తమ హయాంలో ఆడపిల్ల పుడితే రూ.13వేలు, అబ్బాయి పుడితే రూ.12వేలు ఇచ్చామని గుర్తు చేశారు. ఇలా ఎన్నో కార్యక్రమాలు కేసీఆర్ హయాంలో జరిగాయని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరలు.. ఇలా అన్ని పథకాలు బంద్ అయ్యాయని ఆగ్రహించారు. ఎన్నికలు వస్తే ఎవరైనా ఏం చేస్తారో చెప్తారు.. కానీ బెదిరిస్తారా? అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ నాశనం చేశారని.. రెండేళ్లలో ఏం మంచిపని చేశారో చెప్పాలన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ పేదల ఇళ్లు కూలగొడుతున్నారని ÷ర్ అయ్యారు. హైడ్రా, బుల్డోజర్ పేరుతో పేదలపై జులుం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన ఏ ఒక్క హామీనీ ఈ ప్రభుత్వం అమలు చేయలేదని కేటీఆర్ దుయ్యబట్టారు. బీసీ, ఎస్సీ డిక్లరేషన్ అంటూ నోటికొచ్చిన 420 హామీలు ఇచ్చారని మండిపడ్డారు. మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో చనిపోతే ఈ నెల 11న బైపోల్ ఎన్నిక వచ్చిందన్నారు. ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గోపీనాథ్ భార్య మాగంటి సునీతకు కేసీఆర్ టికెట్ ఇచ్చారని చెప్పారు. భర్త చనిపోయి మాగంటి సునీత ఏడిస్తే.. దాన్ని కూడా కాంగ్రెస్ నాయకులు డ్రామా అంటున్నారని చెప్పారు. ఒక ఆడబిడ్డ ఏడిస్తే కూడా ఇంత అన్యాయంగా మాట్లాడతారా? అని ప్రశ్నించారు. ఆడబిడ్డను అవమానిస్తున్న వారికి బుద్ధి చెప్పాల్సిందేనన్నారు. అధికారంలోకి రాగానే మేయర్, ఇతర నేతలు కాంగ్రెస్‌లో చేరినా ప్రజలు తమతోనే ఉన్నారని చెప్పారు. జూబ్లీహిల్స్ విజయంతోనే బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం కావాలని.. కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రి చేసుకోవాలని ఆకాంక్షించారు. ఆడబిడ్డల ఆశీర్వాదంతో మాగంటి సునీత ఘన విజయం సాధించబోతున్నారని చెప్పారు.

# గుండె ఘోష

› మొదటి పేజీ తరువాయి

ఇరుక్కుపోయారు. తొక్కిసలాటలో భక్తులు కాళ్ల కింద నలిగిపోయి ఊపిరాడక విలవిల్లాడి పోయారు. ఆలయ ఆవరణలో వారి హాహాకారాలు మిన్నంటాయి. ఘటనా స్థలంలోనే ఏడుగురు, ఆసుపత్రిలో మరో ఇద్దరు చనిపోయారు. గాయపడిన వారిలో చాలామందికి కాళ్లు, చేతులు విరిగిపోయాయి. స్థానికులు వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టారు. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని టెక్కలి, శ్రీకాకుళం ఆసుపత్రులకు తరలించారు. క్షతగాత్రులకు పలాస ప్రభుత్వాసుపత్రిలో చికిత్స అందజేస్తున్నారు.

**ఆలయానికి రోజుకు రెండువేల మంది వరకు వస్తుంటారు. భక్తులకు ప్రసాదవితరణ చేసి పంపిస్తాను. ఇలా జరగడం దురదృష్టకరం. ఇంతమంది వస్తారని అసలు ఊహించలేదు. అందుకే పోలీసులకూ సమాచారం ఇవ్వలేదు.** – హరిముకుంద పండా

# ఘనంగా సత్యసాయి శతజయంతి ఉత్సవాలు

### 13వ తేదీ నుంచి 23వ తేదీ వరకు నిర్వహణ
### ఉత్సవాల నిర్వహణకు మంత్రులతో కమిటీ
### సిఎం చంద్రబాబు వెల్లడి



సత్యసాయి జిల్లా,నవంబర్ 1:సత్యసాయి శతజయంతి ఉత్సవాలని ఘనంగా నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సత్యసాయి శతజయంతి ఉత్సవాలని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని స్పష్టం చేశారు. సత్యసాయి బాబా అనంతపురం జిల్లాకు నీటి సరఫరా విషయంలో తన దగ్గర మాట తీసుకున్నారని గుర్తుచేశారు. ఎల్ అండ్ టీ ద్వారా తాను గతంలో ఆ పనులు చేయించానని... కానీ ఆ తర్వాత వచ్చిన పాలకులు ఆ పనులని ఎందుకు నిలిపేశారని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. సత్యసాయి శత జయంతి ఉత్సవాలను ఈ నెల13వ తేదీ నుంచి 23వ తేదీ వరకూ వైభవంగా నిర్వహించేందుకు తమ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని ప్రకటించారు. మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, సవిత, కందుల దుర్గేష్, సత్యకుమార్ యాదవ్‌లతో ఓ కమిటీ వేశామని తెలిపారు. సత్యసాయి ట్రస్టుతో కలిసి మంత్రుల కమిటీ శతజయంతి ఉత్సవాలను పర్యవేక్షిస్తుందని చెప్పుకొచ్చారు. ఓ ఆధ్యాత్మిక కేంద్రంగా పుట్టపర్తిని అభివృద్ధి చేస్తామని ఉద్ఘాటించారు. అభివృద్ధి అజెండాతో పనిచేస్తున్న బీజేపీ.. గుజరాత్ రాష్ట్రంలో గడచిన 25 ఏళ్లుగా అధికారంలో ఉందని నొక్కిచెప్పారు సీఎం చంద్రబాబు. ఏపీలో ఏ వ్యక్తి తప్పు చేసినా ప్రభుత్వ నిఘా నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు. ఆడబిడ్డలపై అత్యాచారాలకు పాల్పడితే వారికి అదే చివరి రోజు అవుతుందని వార్నింగ్ ఇచ్చారు. ఇవాళ(శనివారం) సత్యసాయి జిల్లాలోని పెద్దన్నవారి పల్లిలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా పేదలసేవలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరై ప్రజలను ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. చిత్తూరు మాజీ మేయర్ దంపతుల హత్య కేసులో నిన్ననే కోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తుచేశారు. ఈ కేసులో ఐదుగురికి ఉరిశిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పు ఇచ్చిందని తెలిపారు సీఎం చంద్రబాబు. న్యాయం జరగడానికి ఆలస్యం అయినా.. తప్పు చేసిన వారు తప్పించు కోలేరనడానికి ఈ తీర్పు అతిపెద్ద ఉదాహరణ అని చెప్పుకొచ్చారు. అతి దారుణంగా మేయర్ కార్యాలయంలోనే ఆ దంపతుల్ని హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీలో తాము అభివృద్ధి చేసిన వాటిని గత పాలకులు విధ్వంసం చేశారని ÷ర్ అయ్యారు. ఇప్పుడు మళ్లీ వచ్చి వాటినే మొదలు పెట్టాల్సి వస్తోందని చెప్పుకొచ్చారు. అభివృద్ధి చేసిన పనులని విధ్వంసం చేస్తే.. మళ్లీ వాటినే పునరుద్ధరించటం చాలా కష్టతరం అవుతుందని వెల్లడించారు. ప్రజలంతా ఆలోచించి తమ ప్రభుత్వానికి సహకరిస్తేనే శాశ్వతంగా మంచి జరుగుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఎస్సీలకే అమలు లేకుంటే పోరాటం తప్పదు

## సిపిఐ నాయకులు వేముల కృష్ణకర్

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి**

ఎస్సీ సబ్ ప్లాన్ కింద కేటాయించిన 42 వేల కోట్ల రూపాయలు ఎస్సీల సంక్షేమం విద్య ఉపాధి మౌలిక సదుపాయాల కోసం ప్రత్యేకంగా వెచ్చించాలి అవే నిధులను ఇతర ప్రాయోజనాలకు మార్పిడి చేయడం కత్తెరపై పెట్టడం మేము అనుమతించము అని సిపిఐ నేత వేముల కృష్ణకర్ ఘాట్‌గా హెచ్చరించారు ఈ నిధులు ఎస్సీల తలుపు తెరుస్తున్న వాగ్దానాల ఫలితం మాటలు ప్రతిపాదనలు వద్దు ఐతే మంత్రి కార్యాలయాల షెల్ఫులపై లిఖితాలు మాత్రమే ఉంచితే అది మోసం ఉద్యోగ నియామకాల్లో రాజకీయ అర్హతల్లో బీసీలకు ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్ చర్యలోకి వచ్చేదాకా డిఎస్ నియామకాల్లో ఎస్సీ బీసీలకు తగిన మార్కులు అవకాశాలు కోల్పోకుండా కట్టుబడి ఉండాలి చట్టసభల్లో కమిటీల్లో ప్రతినిధ్యం పెంచి బడ్జెట్‌లో ఇచ్చిన ప్రతి రూపాయి ఎస్సీల అభివృద్ధికి ప్రత్యక్షంగా చేరే విధంగా పూర్తి పారదర్శకత అమలు చేయాలని ప్రభుత్వం తప్పనిసరిగా చర్యలు తీసుకోవలన్నారు అనంతరం ఆయన అధికారులు ప్రభుత్వ ప్రతినిధుల నిర్లక్ష్యానికి ప్రజాస్వరూపమైన ఉద్యమం రూపు దిద్దుకోబోతుందని హెచ్చరించి వాగ్దానాలపై నమోదు కోరారు ఈ సమావేశంలో వేముల కృష్ణకర్ రేణిగుంట్ల సాంబయ్య జల్లి సారయ్య తులసిరామ్ తదితరులు పాల్గొన్నారు



# రివిజన్ ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలి

## రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.






**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమర్ధవంతంగా చేపట్టాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు- ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజక వర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని, కేటగిరీ లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ లో 1987 నుంచి 2002 మధ్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. మొదట కేటగిరి జాబితాను బి ఎల్ ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవడం జరుగు తుందని, ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 63 లక్షల ఓటర్లను నిర్ధారించడం జరిగిందని, మిగిలిన 12 లక్షల ఓటర్ల నిర్ధారణ త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కేటగిరి , క్యాటగిరి లలోని ఓటర్లను కేటగిరి కు మ్యాపింగ్ చేసే ప్రక్రియను మెరుగుపరచాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలోనే నిజమైన పేదలకు ఇళ్లు

## వీరనారాయణపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల రెండువ దశ ప్రారంభం

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి**

ఎల్కతుర్తి మండలం వీరనారాయణపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల రెండో దశ పనులు ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా మొలుగు నిర్మల నర్సయ్య దంపతుల గృహ నిర్మాణానికి శుభారంభంగా ముగ్గు వేశారు అనంతరం సంతోషంతో మాట్లాడిన మొలుగు నిర్మల 20 ఏళ్ల కల నేడు నిజమైంది పేద అయినా నాకు ఇల్లు లేదు భూమి లేదు గత టిఆర్ఎస్ ప్రభుత్వం మా పేదల్ని అసలు పట్టించుకోలేదు తమ కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మా నిరుపేదలకు న్యాయం జరుగుతోంది మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల మాకు ఇల్లు వచ్చింది అని భావోద్వేగంతో తెలిపారు తదుపరి ఆమె ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డు ఉచిత కరెంట్ 500 రూపాయలకే గ్యాస్ ఉచిత బస్ సదుపాయం ఇలా కాంగ్రెస్ ఇచ్చిన వరాలు అంటూ గ్రామ కాంగ్రెస్ నాయకులకు ఇందిరమ్మ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పుల్లూరి శ్రీధర్ రావు మాజీ యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా జనరల్ సెక్రటరీ మండ సుమన్ గౌడ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు పుల్లూరి నర్సింగ రావు మండ ఆనందం చదిరం రాజు చదిరం జ్యోతి గ్రామ కార్యదర్శి శ్రీనాథ్ గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు



# రాజీవ్ నగర్‌లో బిజెపి బూత్ కమిటీ సమావేశం

## దీపక్ రెడ్డి విజయం కోసం విస్తృత ప్రచారం..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రాజీవ్ నగర్ ప్రాంతంలో బిజెపి బూత్ కమిటీ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశం ప్రధాన ఉద్దేశ్యం జూబ్లీహిల్స్ అభ్యర్థి దీపక్ రెడ్డి విజయాన్ని ఖాయం చేయడం కోసం బూత్ స్థాయిలో వ్యూహాలను సిద్ధం చేయడం జరిగింది బూత్ అజెండా ఇన్‌చార్జ్ రితేష్ రాథోడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ,ప్రతి బూత్ స్థాయి కార్యకర్త బిజెపి యొక్క శక్తి ప్రతి ఓటరిని వ్యక్తిగతంగా కలసి దీపక్ రెడ్డి అభివృద్ధి భావజాలం, మోదీ నాయకత్వాన్ని ప్రజలకు వివరించండి అని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న శక్తి కేంద్ర ఇంచార్జ్ నీలం శ్రీనివాస్ రాజ్, బూత్ నం.85 అధ్యక్షుడు రాజు ,బూత్ నం.86 అధ్యక్షురాలు జ్యోతి ,బూత్ నం.88 అధ్యక్షుడు భాను ప్రసాద్,అంజలి, కౌసల్య , లక్ష్మి , దివ్య , రాజీ , జనార్ధన, గిరి , సత్యనారాయణ తదితర బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.సికింద్రాబాద్ నుండి రాజేశ్ కాలనీ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు ఎన్. ఎస్. రెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరై కార్యకర్తలను ఉద్దేశించి లంకల దీపక్ రెడ్డి విజయం కోసం అందరూ అంకిత భావం తో కలిసి కృషి చేయాలని కోరారు. మియాపూర్ నుండి నల్లూరి పట్టాభిరామ్ , కన్నికంటి ప్రభాకర్ పొలిటికల్ అనలిస్ట్ మరియు టీమ్ పట్టాభి



సభ్యులు నరేష్, రమేష్, కృష్ణ, సందీప్, ప్రసాద్, మాధవి, వెంకట్ పాల్గొని పార్టీ శ్రేణుల్లో ఉత్తేజాన్ని నింపారు.ఈ సందర్భంగా నల్లూరి పట్టాభిరామ్ మాట్లాడుతూ... "దీపక్ రెడ్డి విజయం కోసం ప్రతి కార్యకర్త బూత్ స్థాయిలో కృషి చేయాలి. ప్రజలతో నేరుగా మమేకమై బిజెపి ప్రభుత్వ అభివృద్ధి పథకాలను వివరించండి. మన విజయం ప్రజల విశ్వాసానికి ప్రతీక అవుతుంది. ప్రజలకు ఈసారి సానుభూతి కాదు, పరిష్కారం కావాలి. బీజేపీ ఆ పరిష్కారం అందించగల శక్తి ఉన్న ఏకైక పార్టీ" అని పేర్కొన్నారు.

# చౌరస్తాలో లైట్ల వెలుగులు దళితవాడలో మురుగు అలలు

## ఎల్కతుర్తిలో ఎవరికి వినపడని ఎస్సీ కాలనీ కేకలు .అభివృద్ధి పోస్టర్లు అంటూ చెప్పుకోవడం కాదు .మనం చేసే పనులు నిజాలే మనం మాట్లాడుతున్నాయి .మూడురోజులుగా నీటిలో దళితులు ఒక్క నాయకుడైన కనిపించారా .ఎల్కతుర్తి బిజెపి మండల అద్యక్షుడుమంతుర్తి శ్రీకాంత్ యాదవ్

**ఎల్కతుర్తి మండలం**

**నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 01:**

వర్షం కురిసింది నీరు నిలిచింది కానీ ఎల్కతుర్తి ఎస్సీ కాలనీ ప్రజల కష్టం ఎవరికి తెలీదుమూడు రోజుల నుండి ప్రస్తుతం ఇప్పుడు కూడా కాలనీ మొత్తం మురికి నీటిలోనే జీవనం ఈ పరిస్థితిని పరిశీలించేందుకు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఎస్సీ కాలనీకి చేరి పరిస్థితులను ప్రత్యక్షంగా చూశారు మొత్తం కాలనీలోని ఇండ్లు మాత్రమే కాకుండా పంట పొలాలు మునిగి పోయి రైతులు తీవ్ర నష్టంలో ఉన్నారని అంచనా వేశారు ఫోటోలు తీసి ఫేస్‌బుక్‌లో పెట్టడం కాదు అభివృద్ధినేల మీదికి సమస్య దగ్గరకు రండి దళితవాడలో ఉన్న బాధలు మీరు తట్టుకోగలరాఅని మండిపడ్డారు ఎన్ హెచ్563 పనుల పేరుతో మురికినీటి కాలువలను మూసేయడం వల్లే ఇలాంటి దారుణ పరిస్థితి వచ్చిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రజల కన్నీళ్లు కనిపించవాఓటు అడిగేటప్పుడు ఇల్లు దొరుకుతుంది ఇప్పుడు ఆ ఇండ్లు నీళ్ళలో మునిగిపోయినా ఎవరూ లేరాఅని ఘాటు ప్రశ్నలు విసిరారుకాలనీ వాసులు తమ బాధలు చెబుతుండగా వెంటనే ఎన్ హెచ్ ప్రాజెక్ట్ మేనేజర్ కు ఫోన్ చేసి కాలువ పనులు ప్రారంభించేలా చర్యలు చేపట్టించారు దీర్ఘకాలిక పరిష్కారానికి బండి సంజయ్ గారి దృష్టికి ఈ సమస్య చేరుతుంది ఇది మాట కాదు నా యొక్క బాధ్యత చివరగా మేడి పండు చూడ మేలిమై ఉండు పొట్ట విప్పి చూడ పురుగులు ఉండు అనేట్టుగా ఎల్కతుర్తి చౌరస్తా మాత్రం లైట్ల వెలుగులతో దగ దగలు ఆడుతూ కనిపిస్తే లోపల కాలనీలో మాత్రం మురుగునీరు అలలు ఎవరికి కనిపించకపోవడం అది వారికే వదిలేస్తున్న అంటూ ఆయన స్పష్టం చేశారు పది సంవత్సరాలుగా ఇదే దుస్థితి చూడటానికి ఎవరు రావడం లేదు అని కాలనీ వాసులు వారి యొక్క గోడును వెల్లబుచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్ జిల్లా గొర్రెల కాపరుల కన్వీనర్ వెంకటేశ్ బిజెపి సీనియర్ నేతలు కంచర్ల శంకరయ్య జనగాని కిష్టయ్య అల్లి కుమార్ మంతుర్తి తిరుపతి యాదవ్ రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు





# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు

## ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తంగళ్ళపల్లి రమేష్

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:**

ఎల్కతుర్తి గ్రామంలో ఇటీవలే మరణించిన బోనగిరి ఐలయ్య కుటుంబాన్ని తంగళ్లపల్లి యువసేన వ్యవస్థాపకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్లపల్లి రమేష్ పరామర్శించారు ఐలయ్య మరణంపట్ల ఆయన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ ఆ కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు కుటుంబానికి ఆర్థిక భారం కొంత తగ్గించాలన్న ఉద్దేశ్యంతో 50 కిలోల బియ్యం అందజేశారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా కష్టకాలంలో ప్రజలతో నిలబడి సాయం చేయడం మనందరి కర్తవ్యము అని ఐలయ్య కుటుంబానికి భవిష్యత్తులో కూడా సహాయం అందించడానికి ప్రయత్నిస్తాను అని అన్నారు ఈ కార్యక్రమంలో బోనగిరి కుమారస్వామి(న్యాయవాది) తంగెళ్ళపల్లి రాజ్ కుమార్ ఎల్కతుర్తి రజక సంఘం అధ్యక్షుడు బండి కుమారస్వామి తంగెళ్ళపల్లి కొమరయ్య బోనగిరి కుమారస్వామి పడాల మల్లయ్య గోడిశీల అర్జున్ తదితరులు పాల్గొన్నారు



# నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సన్మానం

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా బాధ్యతలు తీసుకొన్ని సంవత్సరం కాలం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఏఐటీయూసీ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు ఆశి. యాదయ్య ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎం.డీ. షబ్బీర్ అలీ కి సన్మానం చేయడం జరిగింది. అనంతరం వారు. మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా షబ్బీర్ అలీ బాధ్యతలు తీసుకున్న తరువాత నిజాంపేట్ మున్సిపల్ కార్మికుల అనేక సమస్యలు పరిస్కారం చేయడం. కార్మికులకు కిట్ ఇవ్వడం జరిగింది. అని అన్నారు. అలాగే అనేక పార్కులు అభివృద్ధి చేయడం జరిగింది అని అన్నారు. రోడ్లు, డ్రైనేజిలు వేయడం జరుగుతుంది అని అన్నారు. గోపి కమిషనర్ తరువాత అనేక మంది వచ్చిన చేయని పని ఇప్పుడు షబ్బీర్ అలీ చేస్తున్నారు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు పాలభిందెల శ్రీనివాస్, పొన్నికంటి దస్తగిరి, సురేందర్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# మొంథా తుఫాన్ నష్టంపై ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు రైతులకు భరోసా

సీఎం ప్రకటించిన ఎకరాకు
10,000 ఆర్థిక సహాయం
నష్టపోయిన ప్రతి రైతుకు అందిస్తాం.
ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పర్వతగిరి మండల పరిధిలోని సోమారం వర్ధన్నపేట మండల పరిధిలోని ఇల్లంద, కట్ర్యాల గ్రామాల్లో తుఫాన్ ధాటికి ఇండ్లు, పంటలు నష్టం వాటిల్లిన పొలాలను నేడు క్షేత్రస్థాయిలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ప్రకటించిన ఎకరాకు ?10,000 ఆర్థిక సహాయం నష్టపోయిన ప్రతి రైతుకు అందేలా చూస్తానని ఆయన హామీ ఇచ్చారు. అధికారులు పారదర్శకంగా పనిచేసి ప్రతి రైతుకు పరిహారం అందేలా చూడాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన ఎకరాకు 10,000 ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. వెంటనే నష్టపోయిన రైతులు ,కౌలు రైతులకు కూడా పరిహారం అమలు అవుతుందని ఎవ్వరు అధైర్య పడొద్దని నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు.. ఈ ఆర్థిక సహాయం వరి, పత్తి పంటల రైతులకు తక్షణ ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. 56,54 వ డివిజన్ ప్రజలను తుఫాన్ కోలుకోలేని దెబ్బకొట్టిదని గుర్తు చేసుకున్నారు. నిన్న సీఎం రేవంత్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా ఏరియల్ సర్వే చేసి నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ఆదుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు .క్షేత్రస్థాయిలో సమస్యలను అర్థం చేసుకుంటేనే ప్రభుత్వ సహాయం సమర్థవంతంగా అందించడానికి అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు అన్నారు. అందుకోసమని సీఎం రేవంత్ రెడ్డి వరద బాధితులను పరామర్శించేందుకు వస్తే సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న మెదడు లేని నాయకుడు కాంగ్రెస్ అసమర్ధ పాలన అని అంటున్నారని వారికి కొంచమైన సిగ్గుండాలని ప్రకృతి విలయాన్ని ఎవ్వరు ఆపలేరని వారు అర్థం చేసుకోవాలని అన్నారు. గత ప్రభుత్వం లా మాటలు ఇచ్చి తప్పించుకునే ప్రభుత్వం మాది కాదని చేతల ప్రభుత్వం కాబట్టే తక్షణమే సహాయం ప్రకటించి నష్టపోయిన ప్రతి ఇంటిని ప్రతి ఒక్క కుటుంబాన్ని, రైతులు,కౌలు రైతులకు సైతం ఆదుకుంటామని తెలిపారు. సిగ్గులేని నాయకులు ప్రకృతి విలయాన్ని కూడా రాజకీయం చేయాలనుకోవడం సిగ్గుమాలిన పని అని హెచ్చీదేవ చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, వరంగల్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్రావు, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడి రాజిరెడ్డి, మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జాటోతు శ్రీనివాస్ నాయక్, పోశాల వెంకన్న గౌడ్ సీనియర్ నాయకులు కార్యకర్తలు మరియు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు..



# సేంద్రియ గ్రామీణ ఉత్పత్తుల ప్రోత్సాహానికి నూతన ఆరంభం

జాతీయ ఆర్గానిక్ రైతుల సంతను ప్రారంభించిన.
ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హనుమకొండ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించే దిశగా, సేంద్రియ వ్యవసాయం మరియు చేనేత ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు శనివారం రోజున పబ్లిక్ గార్డెన్స్ లోని నేరెళ్ల వేణుమాధవ్ కళ వేదికలో ఏర్పాటు చేసిన జాతీయ ఆర్గానిక్ రైతుల సంతను హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరీష్ తో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సేంద్రియ ఉత్పత్తుల వినియోగం మన ఆరోగ్యానికి మేలు చేస్తుంది. గ్రామీణ రైతులు ఉత్పత్తి చేసే ఆర్గానిక్ ఆహార పదార్థాలు, నేటి మారుతున్న మోడరన్ ఫుడ్ కంటే ఎంతో మెరుగైనవి అన్నారు. ఈ సంత ద్వారా స్థానిక రైతులకు కొత్త మార్కెట్ అవకాశాలు లభిస్తాయి. వినియోగదారులు కూడా నాణ్యమైన సేంద్రియ ఉత్పత్తులను నేరుగా రైతుల వద్ద నుండే పొందగలరు అని తెలిపారు. తరువాత ఎమ్మెల్యే కలెక్టర్ సంతలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించారు. రైతులు, చేనేత కార్మికులు, గిరిజన కళాకారులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి ఉత్పత్తుల ప్రత్యేకతలు, ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. వారు ప్రదర్శించిన సేంద్రియ పంటలు, చేనేత వస్త్రాలు, గిరిజన హస్తకళా ఉత్పత్తులను అభినందించారు.



# అన్నిదానాల్లో కెల్ల అన్నదానం మిన్న

1653 రోజులుగా దాతల సహకారంతో పేదలకు అన్నదాన సేవలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**





అన్నపూర్ణే సదాపూర్ణే శంకర ప్రాణ వల్లభే జ్ఞానవైరాగ్య సిద్ధ్యర్థం భిక్షాం దేహీ చ పార్వతి మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1653 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున దాతలు అందించిన సహకారంతో లక్ష్మీ గణపతి రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా జన్మది నోత్సవాన్ని పురస్కరించుకుని వేముల వెంకటేశ్వర్లు పల్లవి శాశ్వత దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత ప్రతాప స్వప్న సంపత్ నగుబోతు రవీందర్ జ్యోతి గణాచారి మఠం శైలజ సాంబశివు దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర శిరీష సాయిచంద్ర దశర్వాణి రవిచంద్ర హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని, ఒక్కపూట పేదలకు భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్ వొడ్యాల వేణు సగ్గు రాహుల్ పాల్గొన్నారు



# శ్రీ బాల నగర వెంకటేశ్వర స్వామి దేవాలయంలో

సామూహిక సత్యనారాయణ వ్రతాలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శ్రీ బాలానగర వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో కార్తీక ఏకాదశి సందర్భంగా సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామివారి వ్రతాలు శ్రీ వారి ఉత్చవ సేవా సమితి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించ బడినాయి ఈ వ్రతాలలో పాల్గొన్న వారికి భోజన సౌకర్యాలు కల్పించారు. వ్రతాలలో సుమారు వంద జంటలు పాల్గొన్నాయని ఆలయ ఈ ఓ కిషన్ రావు ఆలయ చైర్మన్ పరాశరం శ్రీనివాసాచార్యులు తెలిపారు తెలిపారు ఇందులో ఆలయ అర్చకులు, సిబ్బంది సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.





# లోకల్ బాడి అదనపు కలెక్టర్ ఇంచార్జి గా మదన్ మోహన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా రెవెన్యూ అధికారి గా విధులు నిర్వహిస్తున్న మదన్ మోహన్ కు ఇంచార్జి లోకల్ బాడి అదనపు కలెక్టర్ గా బాధ్యతలు అప్పగించిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ . ఈ సందర్భంగా మదన్ మోహన్ అదనపు కలెక్టర్ లోకల్ బాడి బాధ్యతలను స్వీకరించినందున జిల్లా కలెక్టర్ ని మర్యాద పూర్వకంగా కలసి పూల మొక్క ను అందించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై ప్రత్యేక శ్రద్ధ వహించి జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి నిర్మాణ పనుల్లో ఎలాంటి లోటుపాట్ల కు తావులేకుండా వంద శాతం పనులు జరగేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని తెలిపారు.



# వైద్య ఖర్చులకై సి.ఎం.రిలీఫ్ ఫండ్ చెక్ అంధ చేత

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామానికి చెందిన నలిగింటి మల్లిక కు 50 వేల 450 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు నాయకులు అల్లూరి విక్రమాదిత్య, ముళ్ళ పూడి రామచంద్రం, కూచిపూడి గణపతి, కొటారు వెంకటరావు, నామన పరమేశ్వర రావు, కూచిపూడి గణపతి, ఇందుగుల రామకృష్ణ, సిద్ధ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

# దళితుల ఆత్మగౌరవ ర్యాలీకి బయలుదేరి వెళ్లిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జరిగిన దాడికి నిరసనగా చలో హైదరాబాద్ కార్యక్రమానికి బయలుదేరి వెళ్లిన బాచుపల్లి మండల్ ఎంఆర్పిఎస్ నాయకులు దయచేసి ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ అందరికీ బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ గ్రామ కమిటీ అధ్యక్షులు ఏసుబాబు విష్ణు నగేష్ పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# ముమ్మరంగా కొనసాగుతున్న సహాయక చర్యలు

వరద నష్టం కలిగిన పలు కాలనీలో ఫైర్
ఇంజన్ల ద్వారా బురద మట్టి తొలగింపు

**వరంగల్ బ్యూరో నిలగిరి వార్త.**

హనుమకొండ భారీ వరదలతో ముంపునకు గురైన పలు కాలనీలో పేరుకుపోయిన బురద మట్టిని తొలగించేందుకు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. శనివారం ఉదయం నుండి హనుమకొండ పరిధిలోని సమ్మయ్య నగర్, అమరావతి నగర్, జవహర్ నగర్, గోపాలపూర్, ఇతర కాలనీల్లో ఆరు ఫైర్ ఇంజన్ల ద్వారా బురద మట్టిని అగ్నిమాపక శాఖ సిబ్బంది తొలగిస్తున్నారు. వరద ముంపు కారణంగా ఆయా కాలనీల్లో ఇండ్లు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, రోడ్లపై బురద మట్టి పేరుకుపోయి ఉండగా ఫైర్ ఇంజన్లను తెప్పించి శుభ్రం చేయిస్తున్నారు. హనుమకొండ జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో 30 మంది అగ్నిమాపక సిబ్బంది ఈ సహాయక చర్యల్లో పాల్గొంటున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయా కాలనీల్లో కొనసాగుతున్న సహాయక చర్యలను గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డివిజన్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు పర్యవేక్షిస్తున్నారు హనుమకొండ, పరకాల, వర్ధన్నపేట, నర్సంపేట, వరంగల్ ల నుండి ఆరు ఫైరింజన్లతో సహాయక చర్యలను చేపడుతున్నారు. ఫైర్ ఇంజన్ల నుండి నీటి ప్రెషర్ తో బురద మట్టి తొలగింపు చర్యలతో ముంపు బాధిత కాలనీల ప్రజలకు ఊరట లభిస్తుంది.



# తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

కామారెడ్డి జిల్లా బంజారా విభాగం ఎస్టి సెల్
అధ్యక్షుడు డేగవత్ జై ల్ సింగ్ నియామకం.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం లింగంపేట్ మండలం రామాయి పల్లి గ్రామానికి చెందిన కామారెడ్డి జిల్లా బంజారా, విభాగం ఎస్టి సెల్ అధ్యక్షుడు డేగవత్ జై ల్ సింగ్ ని శనివారం తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నియమించారు. కామారెడ్డి జిల్లా బంజారా విభాగం ఎస్టి సెల్ అధ్యక్షుడు డేగవత్ జై ల్ సింగ్ మీడియా సమావేశం లో మాట్లాడుతూ.. నాకు ఈ అవకాశం కల్పించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గారికి మరియు,నాకు సహకరించిన తెలంగాణ జాగృతి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎదురు గట్ల సంపత్ గౌడ్ కి కృతజ్ఞతలు ధన్యవాదాలు జైల్ సింగ్ తెలిపారు. జాగృతి సంస్థ యొక్క ఆశయాలను అనుకూలంగా పనిచేస్తానని తెలిపారు.

# షేక్ పేట్ డివిజన్ వినాయక నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని షేక్ పేట్ డివిజన్ వినాయక నగర్ లో ఇంటింటి ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గారు బాన్సువాడ మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, దుబ్బాక నియోజకవర్గం ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి లతో పాటు యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమా పథకాలు ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, సంక్షేమనికే కట్టుబడి ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు.



## జాతీయ కర్రసాము సదస్సు మరియు సెలెక్షన్స్ వేడుకలను ప్రారంభించిన సొంటిరెడ్డి పున్నారెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

సొంటిరెడ్డి పున్నారెడ్డి అధక్షత న జాతీయ కర్రసాములి సదస్సు మరియు సెలెక్షన్స్ ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.కుత్బుల్లాపూర్ మండలం పరిధి, గాజులరామారం డివిజన్ నందు గల శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ నందు బూమ్స్ అకాడమీ వారిచే నిర్వహించబడుకున్న జాతీయ కర్రసాము సెలెక్షన్స్ మరియు సదస్సు యొక్క ప్రారంభోత్సవ వేడుకలను ప్రారంభించారు.ఈ వేడుకలకు జాతీయ కర్రసాము యొక్క నిర్వాహకులు శ్రీ మహమ్మద్ రఫీ షేక్ అధ్యక్షత వహించగా టి పి సి సి మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ సొంటిరెడ్డి పున్నారెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేశారు. రెండు రోజుల పాటు ఈ సదస్సు కొనసాగుతుందని, ఇలాంటి సంప్రదాయ క్రీడలను ఆదరించాలని, ఇలాంటి ఆటలే పిల్లల మేధస్సు ను పెంపొందిస్తాయి అని అన్నారు.ఈ కార్యక్రమానికి శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ వైస్ చైర్మన్ శ్రీమతి చైతన్య పున్నారెడ్డి గారు, బూమ్స్ అకాడమీ నిర్వాహకులు శ్రీ కృష్ణ గారు , కర్రసాము ప్రదర్శించే చిన్నారులు మరియు వారి తల్లి తండ్రులు పాల్గొన్నారు.



## హైడ్రా కూల్చినా ఆగని కబ్జాలు

### పరికి చెరువు పరిరక్షణ కమిటీ.

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ మండలంలోని జగతగిరిగుట్ట, ఎల్లమ్మ బండ, కూకట్పల్లి లోని ఆల్విన్ కాలనీ లో విస్తరించి ఉన్న పరికించి చెరువు ను రక్షించాలని కోరుతూ గత కొద్దీ సంవత్సరాలనుండి నుండి చెరువు పరిరక్షణ కమిటీ పేరుతో ఉద్యమిస్తుంటే హైడ్రా లో వినతిపత్రం సమర్పించటం వల్ల గత ఫిబ్రవరి నెలలో హైడ్రా వచ్చి అక్రమ నిర్మాణాలను గుర్తించి కూల్చడం జరిగింది, కానీ నేడు మళ్ళీ కూల్చిన చోట నిర్మాణాలు జరగడమే కాకుండా మరింత విస్తరించాయని ఇలాగే కొనసాగితే పరికి చెరువు ఆనవాళ్ళు లేకుండా పోయే ప్రమాదం ఉంది కాబట్టి హైడ్రా మరోసారి ద్రుష్టి పెట్టి అక్రమంగా ఏర్పడ్డ నిర్మాణాలను కూల్చివేసి ఉన్న పరికి చెరువునైన కాపాడాలని నేడు జగత్ గిరి గుట్ట లో పరికి చెరువు పరిరక్షణ కమిటీ సభ్యులు సమావేశామై ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైడ్రా ఇతర చెరువులను అభివృద్ధి చేసినట్టు పరికి చెరువు ను అభివృద్ధి చెయ్యాలి. సరిహద్దులను నిర్ణయించి హద్దులను ఏర్పాటు చెయ్యాలి. అక్రమంగా కబ్జా చేస్తూ స్థలాన్ని అమ్ముతున్న కబ్జాదారుడి పై పిడి యాక్ట్ అమలు చెయ్యాలి.ఈ విషయం పై స్పందన రాకపోతే మరోసారి హైడ్రా కు వినతిపత్రం ఇవ్వడమే కాకుండా ప్రజలతో కలిసి ఆందోళన కార్యక్రమం చేపట్టుతామణి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పరికి చెరువు పరిరక్షణ కమిటీ కన్వీనర్ ఉమా మహేష్,సభ్యులు సాయి పంతులు, పవన్,ప్రవీణ్, బాబు, సహాదేవ్ రెడ్డి లు పాల్గొన్నారు.



## అసెంబ్లీ ఎన్నికల్లో మాటిచ్చాం నెరవేర్చాం

### -గొల్ల కురుమల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి
### - ఎమ్మెల్యే లు బీర్ల ఐలయ్య, మనోహర్ రెడ్డి

**తాండూరు, నవంబర్ 1 నీలగిరివార్త :**

అసెంబ్లీ ఎన్నికల్లో మాటిచ్చాం నెరవేర్చాం, గొల్ల కురుమల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం తాండూర్ పట్టణంలోని బైపాస్ రోడ్ సమీపంలో శ్రీ బీరప్ప స్వామి దేవాలయ ప్రారంభోత్సవం, రూ.50 లక్షలతో నూతనంగా నిర్మించే కుర్వ భవన్ కు ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ పదేళ్లలో జరగని అభివృద్ధి ఏడాదిన్నర కాలంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేసి చూపిందని అన్నారు. బి.సి రిజర్వేషన్స్ కోసం అందరం కలిసి పనిచేద్దామని తెలిపారు.వెనుకబడిన గొల్ల కుర్వలు విద్య, రాజకీయ, వ్యాపార రంగాల్లో రాణించాలి అన్నారు. ఓ కుర్వ బిడ్డగా నా ఊరు సర్పంచ్ గా అవకాశం కల్పిస్తే, ఈ రోజు ప్రభుత్వ విప్ గా మీ ముందున్నాని అన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ అందరికి సమయాన్ని బట్టి ఇచ్చిన మాట నెరవేరుస్తాంఅన్నారు. గొల్ల కురువలంటే కేవలం పశుపాలకులుగా మాత్రమే కాకుండా, భారతదేశ చరిత్రలో ప్రసిద్ధిగాంచిన విజయనగర సామ్రాజ్య నిర్మాతలైన హరిహర బుక్కరాయుల వంశస్థులు రాజ్యలు పాలించిన చరిత్ర యాదవులదని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, కుర్వ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎగ్గే మల్లేశం , గొల్ల, కురువ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.


గొర్రెను ప్రదానం చేస్తున్న ఎమ్మెల్యే లు


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో రహ్మత్‌నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం..

### యలమంచి ఉదయ్ కిరణ్, టీం సభ్యుల ఇంటింటి ప్రచారం.

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల సందర్భంగా అభ్యర్థి నవీన్ యాదవ్ తరపున ప్రచార కార్యక్రమంలో భాగంగా, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు , ఛైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ , వారి టీం సభ్యులు రాధాకృష్ణ, గోకినేపల్లి రమేష్, సతీష్, వంశీ, ప్రవీణ్, శ్రీనివాసులు, నాగ సాయి తదితరులతో కలిసి జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం రహ్మత్‌నగర్ డివిజన్‌లోని కార్మికనగర్ ప్రాంతంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై, వారి సమస్యలను వినడమే కాకుండా ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ దృష్టికోణం గురించి వివరించారు.ఈ ప్రచారంలో భాగంగా, మహిళల కోసం ఉచిత బస్ ప్రయాణం, పబ్లిక్ హెల్త్ సదుపాయాల విస్తరణ, యువతకు ఉపాధి అవకాశాలు, బీదలకు గృహ సదుపాయాలు వంటి ముఖ్య పథకాలను ప్రజలకు తెలియజేశారు.యలమంచి ఉదయ్ కిరణ్ , ఆయన బృందం ఇంటింటికి వెళ్లి, కాంగ్రెస్ పార్టీ యొక్క ప్రజా సేవా తపన, సమాన అభివృద్ధి పట్ల అంకితభావం, పారదర్శక పాలనపై ప్రజలకు అవగాహన కల్పించారు.అలాగే, జూబ్లీహిల్స్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా హస్తం గుర్తు కి ఓటు వేయాలని ఇంటికి ఇంటికి ప్రచారం చేసారు. ప్రజలు ఉత్సాహంగా స్పందించి, కాంగ్రెస్ పార్టీపై తమ విశ్వాసాన్ని మరోసారి వ్యక్తపరిచారు. ఈ ఇంటింటి ప్రచార కార్యక్రమం ప్రజల విశ్వాసం మరియు కాంగ్రెస్ పార్టీపై పెరుగుతున్న ఆదరణకు ప్రతిబింబంగా నిలిచింది, తెలంగాణ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ దిశగా ప్రజల మద్దతు మరింత బలపడింది అని కాంగ్రెస్ పార్టీ ఖాతాలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ గెలుపు



లాంఛనమే అని వారు ఈ సందర్భంగా తెలిపారు.

## జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

శనివారం ధారూర్ జాతర కు సంబంధించి ఏర్పాట్లపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ...దారూర్ జాతర నవంబర్ 11 నుండి 16 వరకు జరుగుతుందన్నారు. జాతరకు లక్షల సంఖ్యలో భక్తులు రావడం జరుగుతుందని దానికి అనుగుణంగా సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. 24 గంటలు సంబంధిత శాఖలు అధికారులు విధుల్లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అధికారులు సమన్వయంతో పని చేస్తూ జాతర సజావుగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. త్రాగు నీటి, విద్యుత్తు, సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారులకు సూచించారు. జాతరకు చాలా మంది ముఖ్యులు వచ్చే అవకాశం ఉన్నందున పోలీస్ బందోబస్తుకు సిబ్బందిని సమకూర్చాలని అధికారులకు సూచించారు. జాతరలో సంబంధిత సౌకర్యాలను సూచించే విధంగా బోర్డు లను ఏర్పాటు చేయాలని



ఆయన తెలిపారు.ఈ సమావేశంలో డిఎండబ్ల్యూఓ రాజేశ్వరి, జిల్లా పశు సంవర్ధక అధికారి సదానందం, పంచాయతీరాజ్ ఉమేష్, ఎంపీడీవో నరసింహులు, జాతర నిర్వాహక కార్యవర్గ సభ్యులు సంజయ్ కుమార్, డి.రాజు, కె.మార్క్, ఎం.శైలాస్ లతో పాటు పోలీస్, అబ్కారీ, ఆరోగ్య, అగ్నిమాపక, రవాణా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి పుట్టినరోజు వేడుకలు..

### రైతుల సహాయార్థం లక్షా పదహారు రూపాయల నిధుల సేకరణ..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ త్రివేణి స్కూల్ ప్రాంగణం లో విద్యార్థుల కేరింతలు, కోలాహలం మధ్య పండుగ వాతావరణ లో త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ పుట్టినరోజు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా, డా. వీరేంద్ర చౌదరి ప్రేరణతో, త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ల మండలి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు కలిసి మహెూన్నతమైన సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. రైతుల సహాయార్థం నిధుల సేకరణ కార్యక్రమం ద్వారా అసాధారణంగా 1,00,116 రూపాయలు సేకరించారు.నిధుల సేకరణ: త్రివేణి విద్యాసంస్థల అన్ని బ్రాంచీలలోని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు: ప్రతి సంవత్సరం లాగే, సేకరించిన ఈ మొత్తాన్ని తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ని కలిసి ఆయన ద్వారా రైతులకు అందజేయనున్నట్లు స్కూల్ నిర్వాహకులు తెలిపారు.పర్యావరణ హితమైన వేడుక! ప్రస్తుతం అయ్యప్ప మాలలో ఉన్న డా. వీరేంద్ర చౌదరి విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య ఉల్లాసంగా పుచ్చకాయతో చేసిన ప్రత్యేక కేక్‌ను కోసి వేడుకలను



ప్రారంభించారు. ఈ సంద ర్భంగా. వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ.. రైతన్నలకు సహాయం చేయడం అనేది తమ విద్యాసంస్థ యొక్క సామాజిక బాధ్యతగా భావిస్తామని, ఈ గొప్ప సేవా యజ్ఞంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు భాగస్వామ్యం కావడం తమకు ఎంతో గర్వకారణమని తెలిపారు. ఈ కార్య్ర కమంలో త్రివేణి స్కూల్స్ సెంట్రల్ టీమ్, జోనల్ టీమ్, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, డైరెక్టర్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజావాణిలో ప్రభుత్వ భూములలో నిర్మాణం పై పిర్యాదులు హైడ్రా కూల్చివేతలు..

### యదేచ్ఛగా మియాపూర్ ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్న అక్రమార్కుల పీచమనిచిన హైడ్రా..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

మియాపూర్ లో అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఫోకస్ పెట్టింది. 100, 101 సర్వే నంబర్ లలో ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి నిర్మిస్తున్న భారీ అక్రమ భవనాన్ని హైడ్రా ఆధ్వర్యంలో కూల్చివేతలు చేపట్టి భవనాన్ని నెల మట్టం చేశారు . ఫెన్సింగ్ తొలగించి దాదాపుగా పదికోట్లు విలువ చేసే స్థలాన్ని ఆక్రమించి నకిలీ పత్రాలు సృష్టించి అ పత్రాలతో అనుమతులు తీసుకొని అక్రమార్కులు రాజకీయ నాయకుల అండ దండలతో నిర్మాణం చేపట్టినట్లు అధికారులు తెలిపారు పూర్తి వివరాల్లోకి వెళితే సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మండల పరిధిలోని సర్వేనెంబర్ 337, 338 ల పక్కన అనుకుని ఉన్న రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మియాపూర్ లోని సర్వేనెంబర్ 100, 101లలో ప్రభుత్వ స్థలం ఉంది. అమీన్పూర్ సర్వేనెంబర్ 337 338 లలో ఉన్న హుడా అప్రూవ్డ్ లేఔట్ లో 400 గజాల విస్తీర్ణం గల 126 ప్లాట్ నెంబర్ ను భాను కన్స్ట్రక్షన్స్ యజమానులు కొనుగోలు చేశారు. దీనికి ఆనుకొని మియాపూర్ సర్వేనెంబర్ 101 లోని హెచ్ఎండిఏ ప్రభుత్వ స్థలాన్ని 473 గజాల మేర ఆక్రమించారు. ఆక్రమించిన స్థలానికి 126/%ఙ , 126/ జ్ఞుతీ, 126/ఙ% గా పేరుతో ప్లాట్లను సృష్టించారు. అనంతరం మొత్తం 873 గజాల విస్తీర్ణానికి అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధి నుంచి అనుమతులు తీసుకున్నారు. సదరు అనుమతుల కోసం నకిలీ ఎల్ఆర్ఎస్ ను సైతం సృష్టించారు. చివరికి ఎల్ఆర్ఎస్ కోసం చెల్లించే డిడిని సైతం నకిలీది సృష్టించిన కేటుగాళ్లు దర్జాగా ఐదంతస్తుల భవన నిర్మాణాలు చేపట్టారు. 2014లో ఎల్ఆర్ఎస్ మంజూరైనట్లు నకిలీ పత్రాలను సృష్టించి అనుమతులు తీసుకున్నారు. కాగా సర్వే నెంబరు 101 హెచ్ఎండిఏ ప్రభుత్వ స్థలం ఆక్రమణపై హెచ్ఎండిఏ అధికారులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన హైడ్రా అధికారులు 473 గజాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి భవన నిర్మాణం చేపట్టినట్లు తేల్చారు. ఈ మేరకు నకిలీ ఎల్ఆర్ఎస్, ఎల్ఆర్ఎస్ డిడి నీ సృష్టించిన భాను కన్స్ట్రక్షన్స్ యజమానులు ఎల్లారెడ్డి తదితరులపై ఇప్పటికే అమీన్పూర్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. ఈ మేరకు శనివారం సర్వే నెంబర్ 101 హెచ్ఎండిఏ ఆధీనంలోని ప్రభుత్వ స్థలంలో 473 గజాల విస్తీర్ణంలో చేపట్టిన ఐదంతస్తుల అక్రమ నిర్మాణాన్ని హైడ్రా అధికారులు కూల్చివేత చేపట్టారు. భారీ యంత్రాలతో, పోలీసు బందోబస్తు మధ్య ఈ కూల్చివేతలు కొనసాగుతున్నాయి. ఈ



కార్యక్రమంలో హెచ్ ఎం డి ఎ సి ఐ బాల గోపాల్, ఆర్ ఐ శ్రీనివాస్ తదితరులు దగ్గర ఉండి ఈ ఆపరేషన్ ను నిర్వహించారు.

## నేడే ఎన్కతలలో రుద్ర మైసమ్మ జాతర

### - బజరంగ్దళ్ రాష్ట్ర అధ్యక్షులు శివరామకృష్ణ హాజరు
### - వికారాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు కొప్పుల రాజశేఖర్ రెడ్డి
### - రుద్ర మైసమ్మ ఆలయాన్ని రక్షించుకుందాం
### - ఎన్కతల చుట్టూ గ్రామాల ప్రజలు అమ్మవారి కోరికలు తీర్చుకొని అన్నదాన ప్రసాదం స్వీకరించగలరు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి మోమిన్ పేట్ మండలం**

మోమిన్ పెట్ మండల పరిధిలోని ఎన్కతల గ్రామంలో ఇండస్ట్రియల్ పార్కు కోసము ప్రభుత్వము రైతుల భూములను స్వాధీనం చేసుకుని అక్కడ రోడ్లు వేసే కార్యక్రమాన్ని చేపట్టింది. ఆమైసమ్మ ప్రాంతంలోని మాదిగోని గుట్టగా ప్రసిద్ధి చెందిన గుట్ట పైన ఉన్న రుద్ర మైసమ్మ జాతర అందరూ పాల్గొనాలి.మూడు వందల సంవత్సరాల నుండి రైతులందరూ పంటలు వేసే ముందు పంట పండిన తర్వాత అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటూ అమ్మవారి అనుగ్రహం పైన భక్తి విశ్వాసాలని కలిగి ఆలయంలో పూజలు చేస్తూ వస్తున్నారు. అయితే ఇండస్ట్రియల్ కార్పొరేషన్ అధికారులు నూతనంగా ఏర్పాటు చేస్తున్న రోడ్డు నిర్మాణం సంబంధించిన పక్కకు వేసే అవకాశం ఉన్నా కూడా ఇలా చేయడం శోచనీయం. ఇది హిందువులను టార్గెట్ చేసి ఆలయ ఆనవాలు లేకుండా చేస్తున్న పనిగా అర్థమవుతుంది. ఇండస్ట్రియల్ పార్కుకు భూమిని స్వాధీనం చేసేటప్పుడు రైతులందరూ అడ్డుపడి తమకు ఆలయానికి 11 ఎకరాల భూమిని కేటాయించాలని ఎన్కతలగ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# గోపూజ సత్యనారాయణ వ్రతం లో పాల్గొన్న అయ్యప్ప భక్తులు



-అన్నవరంలో కొలువైన శ్రీ వేంకట సత్యనారాయణ స్వామి ఆలయం ఈ వ్రతానికి ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం.
-సత్య అంటే నిజం నారాయణ అంటే సర్వోన్నత మైన దేవుడు సత్యనారాయణడిగా భావించ బడతారు.
-గృహప్రవేశం పిల్లల నామకరణం పుట్టినరోజు శుభకార్యాల సమయంలో ఈ వ్రతాన్ని చేస్తారు.
-ఈ పూజ భక్తులను నిజాయితీ మరియు భక్తి మార్గంలో నడిపిస్తుంది మనసును శుద్ధి చేసి అంతర్గత శాంతిని పొందేందుకు సహాయపడుతుంది.

మద్దిరాల నీలగిరి వార్త నవంబర్ 2

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలం లో గోపూజ సత్యనారాయణ వ్రతం నిర్వహించడం జరిగింది మండల కేంద్రం మద్దిరాలలో ని శ్రీశ్రీశ్రీ స్వయంభుహు పార్వతీ రామ లింగేశ్వర స్వామి దేవాలయంలో శని వారం కార్తీక ఏకాదశి సందర్భంగా గోపూజ మరియు సత్యనారాయణ వ్రతం నిర్వహించారు శివాలయం నిత్య పూజారి రాజోలు అన్నపూర్ణ ప్రసాద్ శర్మ దంపతులచే ఘనంగా వ్రతాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ప్రసాద్ శర్మ మాట్లాడుతూ కార్తీక మాసంలో గోపూజ మరియు సత్యనారాయణ వ్రతం చేసుకోవడం వలన భక్తులకు తమ మనసులోని కోరికలు నెరవేరతాయి కష్టాలు అడ్డంకులు దుఃఖాలు తొలిగిపోతాయి ఆరోగ్యం సంపద మరియు సమృద్ధిని పొందడం కోసం సత్యనారాయణ పూజ చేస్తారు వ్యాపారంలో ఉద్యోగంలో విజయం సాధించడానికి కూడా ఈ వ్రతం చేస్తారు సాధారణంగా ఈ వ్రతాన్ని పౌర్ణమి రోజున లేదా ఏకాదశి వంటి పవిత్రమైన రోజులలో చేయడం



అత్యంత శుభ పరిణామంగా పరిగణించబడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో సిలువేరు యాక లక్ష్మి లింగయ్య స్వామి రాంపాక పద్మ సత్తయ్య స్వామి పాక స్వరూప వీరయ్య స్వామి నలమాస మంజుల రమేష్ స్వామి బెదద రమ వెంకన్న స్వామి మేకల సౌనమ్మ ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

# శిశు విక్రయాలు జరగకుండా చూడాలి - డి డబ్ల్యు ఓ కృష్ణవేణి

నీలగిరి వార్త/ మిర్యాలగూడ/నవంబర్ 1

దామరచర్ల ప్రాజెక్టు పరిధిలో గల వేములపల్లి మండలం అంగన్వాడీ టీచర్లకు సిడిపిఓ ఆధ్వర్యంలో సెక్టార్ మీటింగు నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ కృష్ణవేణి, సిడిపిఓ చంద్రకళ మాట్లాడుతూ టీచర్లకు అవగాహన శిశువిక్రయాలు జరగకుండా చూడాలని అక్రమ దత్తత ఇవ్వకుండా చూడాలని లీగల్ గా దత్తత ఎలా తీసుకోవాలని ప్రతి గర్భవతి, బాలింత గృహ సందర్శన చేసి పిల్లలను ఎప్పటికప్పుడు ఫాలోప్ చేయాలని తల్లిగారిలకు వెళ్లిన బాలింతలను కూడా ఫోన్ ద్వారా పాప వివరాలు తెలుసుకోవాలని తెలియజేసినారు ఎక్కడ కూడా బాల్యవివాహాలు కూడా జరగకుండా చూడాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో డిసిపియు లీగల్ అడ్వైజర్ వెంకన్న ,కౌన్సిలర్ రమణి,అంగన్వాడి సూపర్వైజర్ ,పరిమి రజని అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.




# రాష్ట్రమంత్రివర్గంలో అజారుద్దీన్ కు స్థానంకల్పించడంపై హర్షం వ్యక్తం చేసిన

జగన్నాధపురంకాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ గౌస్ మియా.

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 1



మునగాల:తెలంగాణరాష్ట్ర మంత్రివర్గంలో ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన భారతదేశం మాజీ క్రికెటర్ అజారుద్దీన్ కు రాష్ట్ర మంత్రివర్గంలో మంత్రిగా స్థానం కల్పించడంపై, ముస్లిం.నాయకులు జగన్నాధపురం కాంగ్రెస్ నాయకుడు షేక్ గౌస్ మియా. హర్ష వ్యక్తం చేశారు,ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్రంలో ఉన్న ముస్లిం మైనార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపేట వేసింది అందుకు నిదర్శనమే రాష్ట్ర ముఖ్యమంత్రి వర్గంలో ముస్లిం మైనార్టీ నాయకులకు అజారుద్దీన్ కు స్థానం నిర్ధారణమైనది రుజువైనది తెలిపారు ఈ సందర్భంగా తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ పిసిసి అధ్యక్షుడు మహేంద్ర గౌడ్ తెలంగాణరాష్ట్ర నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖమంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ శాసన సభ్యురాలు నల్లమాద పద్మావతి రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు.

# కార్తీక మాసం సందర్భంగా సంతోషిమాతకు వడిబియ్యం

నీలగిరి వార్త, సూర్యాపేట:-

పవిత్రమైన కార్తీక మాసం శుద్ధ ఏకాదశి పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషి మాత దేవాలయంలో శనివారం త్రిశక్తి వనిత సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు అమ్మవారికి పసుపు కుంకుమ, గాజులు, రవికలు, ఎండు కొబ్బరి, బియ్యంతో కలగలిపి వడి బియ్యం పోశారు. దేవాలయంకు భక్తుల సహకారంతో బీరువా, ప్లాస్టిక్ స్టూల్స్ అందజేశారు. ఈ సందర్భంగా త్రిశక్తి వనిత సంఘం నిర్వాహకురాలు పసుపర్తి జ్యోతి మాట్లాడుతూ త్రిశక్తి వనిత క్లబ్ ఆధ్వర్యంలో 108 దేవాలయాల్లో అమ్మవార్లకు వడిబియ్యం పోయాలని సంకల్పం తీసుకున్నట్లు తెలిపారు. నేటికి 43 దేవాలయాల్లో వివిధ రూపాల్లో ఉన్న అమ్మవార్లకు వడిబియ్యం పోసినట్లు తెలిపారు. ఈ సందర్భముగా సామూహిక లలిత సహస్ర నామ పారాయణాన్ని నిర్వహించారు. శ్రీ సంతోషిమాత దేవాలయం అధ్యక్ష,కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త, బ్రాహ్మ0డ్ల పల్లి మురళీధర్ లు మాట్లాడుతూ త్రిశక్తివనితా సంఘం ఆధ్వర్యంలో వివిధ దేవాలయాల్లో ఉన్న అమ్మవార్లకు ఒడి బియ్యం పోసే కార్యక్రమం నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. కార్తీక మాసం ఏకాదశి రోజున ఈ పవిత్రమైన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. సంకల్ప బలం ఉన్నచో ఏదైనా సాధించవచ్చని అన్నారు. కోరుకున్న విధంగా 108 దేవాలయాల్లో జరుగు ఒడిబియ్యం కార్యక్రమంలో మహిళలంతా పాల్గొని విజయవంత చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..



# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి

.. కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ తండు శ్రీనివాస్ యాదవ్ .....

బీ.సీ.విద్యార్థిసంఘంజాతీయ ప్రధానకార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ .....

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 1



మునగాల:కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ అభ్యర్థి యువనేత వల్లాల నవీన్ యాదవ్, ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ తండు శ్రీనివాస్ యాదవ్, బీ.సీ.విద్యార్థిసంఘం జాతీయ ప్రధానకార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, శనివారం నాడు జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్, తో కలిసి ప్రచారం నిర్వహించి అనంతరం నవీన్ యాదవ్ ను సన్మానించారు ఈ సందర్భంగా వారు నవీన్ యాదవ్ యువకుడని పేదల కష్టాలు తెలిసినవాడని ప్రజాక్షేత్రంలో ఆయన ప్రజలకు సేవ చేసిన గుణాన్ని చూసి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం టికెట్ ఇచ్చిందని నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జూబ్లీహిల్స్ అభివృద్ధికి నవీన్ యాదవ్ గెలుపు కీలకమని వారన్నారు.

# దేవరకొండ ఎక్సైజ్ ప్రొహిబిషన్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 3 న వాహనాల వేలం పాట

సీజ్ చేయబడిన వాహనాలు వేలంపాట

నీలగిరి వార్త, దేవరకొండ



దేవరకొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ లో స్వాధీనం చేసుకున్న వాహనాల వేలం పాట ఈనెల 3 న ఎక్సైజ్ స్టేషన్ వద్ద వేలంపాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఆసక్తి గలవారు ఉదయం పదిగంటలకు ఎక్సైజ్ స్టేషన్ వద్ద ద్విచక్ర వాహనాలకు పదివేల రూపాయలు, ఫోర్ వీలర్స్ కు 30 వేల రూపాయలు డిపాజిట్ చేసి పేరు నమోదు చేయించుకోవాలని తెలిపారు. ఎలాంటి వేలంపాటలో వాహనాలు దక్కించుకొని వారికి డిపాజిట్ వాపస్ అందిస్తామని తెలిపారు.

# శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో కార్తీకమాసం పూజలు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని శ్రీ అభయఆంజనేయ స్వామి దేవాలయంలో కార్తీకమాసం పూజలు ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం తెల్లవారుజామున స్వామివారికి అభిషేకాలు అర్చనలు నిర్వహించిన దేవాలయ ప్రధాన అర్చకులు భక్తుల గోత్రనామాలతో అర్చనలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. కోరిన కోరికలు తీర్చే అభయాంజనేయ స్వామి దేవాలయంగా ప్రసిద్ధి కెక్కిందని ప్రతి సంవత్సరం కార్తీక మాసం పూజలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరవుతారని ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు.



# చలో హైదరాబాద్ మునగాల మండలం నుంచి బయలుదేరిన ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల శ్రేణులు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్1

మునగాల:సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ, పిలుపు మేరకు నిరసన ర్యాలీ లో కార్యక్రమం లో భాగంగా శనివారం మునగాల మండలం నుండి తరలి వెళ్ళినా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు, గావాయి పై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలనిడిమాండ్ చేశారు..ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లాప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనుమాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు లంజపల్లి శ్రీను,రేపాల ఎమ్మార్పీఎస్ గ్రామశాఖఅధ్యక్షులు మేరుగ వెంకటేశ్వర్లు, కర్నే వెంకట నరసయ్య,నాయకులు కత్తి వెంకటేశ్వర్లు, కరుణాకర్, సాయిరాం,వెంకటేశ్వర్లు, గురు స్వామి,ముత్యాలు, జగదీష్, గణేష్, ఉపేందర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు..




# మాధవి లత ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నిన్న వరంగల్ కు విచ్చేసిన హైదరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీచేసిన లిశ్రీమతి కొంపెల్లి మాధవి లత వారి సన్నిహుతులు పుప్పాల రజినీకాంత్ మేనకోడలు వివాహ వేడుకకు హాజరైన సందర్భంగా వారు ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్యాంపు కార్యాలయం లో వారిని శాలువాతో సత్కరించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకట రమణ ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు , సిద్ధం నరేష్ , మార్టిన్ లూథర్ , అపురూప సాయి , ఇనుముల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.





# జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారంలో కొలన్ హన్మంత్ రెడ్డి

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో భాగంగా స్టార్ క్యాంపెనర్ "రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి" మరియు లి"తెలంగాణ రాష్ట్ర రోడ్డు అభివృద్ధి సంస్థ చైర్మన్ మాల్ రెడ్డి రామ్ రెడ్డి తో కలిసి ఇంటి ఇంటి ప్రచారం చేస్తూ కల పత్రాలు పంచుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గారికి వల్లాల నవీన్యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు .



# వ్యవసాయ మార్కెట్ ను సందర్శించిన లిటిల్ ఫ్లవర్ విద్యార్థులు

నీలగిరి వార్త, సూర్యాపేట:-

హైదరాబాద్ లిటిల్ ఫ్లవర్ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ విద్యార్థులు శనివారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ను విద్యా పర్యటనలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా మార్కెట్లో ఈనామ్ విధానం, ఉత్పత్తుల నాణ్యత ప్రమాణాలకొలిచే వివరాలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారు పండించే పంటల వివరాలను విద్యార్థులు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. మార్కెట్లో రైతులకు ఏర్పాటుచేసిన గిడ్డంగులకు సంబంధించిన సౌకర్యాలను పరిశీలించారు. మార్కెట్ ఏ విధంగా కార్యకలాపాలు కొనసాగిస్తుంది అనే విషయాలను స్వయంగా సిబ్బంది నుండి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సిబ్బంది కాసిం,, అధ్యాపకులు వరుణ్ రెడ్డి ,రాజశేఖర్ , ఎస్తేర్, స్వీజి, వేణుగోపాల్, సతీష్, స్వప్న తదితరులు పాల్గొన్నారు..



# నిబంధనలకు అనుకూలంగా వ్యాపారం కొనసాగించాలి

### చిరు వ్యాపారస్తుల అవగాహన సదస్సులో ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలోని స్టేషన్ రోడ్డు లో గల బాపూజీ కమ్యూనిటీ హాల్లో శనివారం వరంగల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో చిరు వ్యాపారులతో అవగాహన సదస్సు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమం లో 200 మంది పైగా చిరు వ్యాపారస్తులు అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సమావేశంలో స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ, ట్రాఫిక్ సిఐ సుజాత తో పాటు చిల్లర వ్యాపారస్తుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా స్థానిక కార్పోరేటర్ చింతాకుల అనిల్ కుమార్ మాట్లాడుతూ చిరు వ్యాపారస్తులందరూ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తూ వ్యాపారం కొనసాగించాలని బాధ్యతతో మెలిగి అధికారులకు సహకరించాలని చిల్లర వ్యాపారస్తుల శ్రేయస్సు కొరకు ప్రభుత్వం నుంచి అందవలసిన సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని వ్యాపారస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ మాట్లాడుతూ సుమారు 2700 పైగా చిరు వ్యాపారాలు రోడ్లపై వ్యాపారం చేస్తున్నట్లు సమాచారం ఉందని,వారికి ప్రభుత్వం తరపున గుర్తింపు కార్డులు ఇచ్చినట్లు ఇంకా గుర్తింపు రావాల్సి ఉందని వ్యాపారస్తులు తెలియజేశారని అవి వచ్చేలా చూస్తానని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు ల నిర్మాణానికి ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని ట్రాఫిక్ అంతరాయం



కలగకుండా స్వచ్ఛతను పాటిస్తూ వ్యాపారం కొనసాగించాలని సమావేశంలో సూచించారు. వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుజాత మాట్లాడుతూ చిరు వ్యాపారస్తులకు అన్ని విధాల సహకరిస్తామని వారు కూడా సహకరించి నిబంధనలోబడి వ్యాపారాలు సుగుణ సాగించాలని ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని బాధ్యతగా నడుచుకోవాలని ఆమె వ్యాపారస్తులకు సూచించారు. ఈ అవగాహన సదస్సులో చిరు వ్యాపారస్తుల గౌరవ అధ్యక్షులు గజ్జల లింగమూర్తి, ప్రధాన కార్యదర్శి సుధాకర్, బొల్లా ఈశ్వర్, గద్దం సుధాకర్, కొలిపాక రాజు, తుమ్మ దాసు, చిరు వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సొసైటీ చైర్మన్ నర్రా పూర్ణ...

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం......**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం మంగ్రాజుపల్లి గ్రామం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లి. మంగ్రాజుపల్లి సంఘం నందు ధాన్యం కొనుగోలు కేంద్రమును సంఘ అధ్యక్షులు నర్రా పూర్ణ చందర్ రావు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి (%జీజూ%)చే ధాన్యం కొనుగోలు కేంద్రం (సన్నాలు ) ను ప్రారంభించినైనది, ఈ కార్యక్రమం నందు %రాజూ% రాధా,%రాజూ% అవినాష్,సంఘ డైరెక్టర్ లు, రైతులు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.తవ్యవసాయ అధికారులు ఎరువుల అమ్మకాల రిజిస్టర్ లు తనిఖీ చేసారు....



# దేవునూరు గ్రామంలో రైతులను పరామర్శించిన

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ధర్మసాగర్ మండలం దేవునూరు గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వరద ప్రభావానికి దెబ్బతిన్న కల్వర్టును పరిశీలించి, పంటలను నష్టపోయిన రైతులను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పరామర్శించారు. ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే తో తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి సమాచారం లేకుండా, ముందస్తు చర్యలు తీసుకోకుండా ఒకేసారి ధర్మసాగర్ రిజర్వాయర్ నుండి 8గేట్లు ఎత్తడం వల్లే ఆస్తి నష్టం, పంట నష్టం జరిగిందని తెలిపారు. వరద ప్రవాహం వచ్చిన తీరును, వరదలో కొట్టుకుపోయిన పంటలను ఎమ్మెల్యే క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రిజర్వాయర్ గేట్లు ఎత్తడం వల్ల భారీగా వరదనీరు వచ్చి తీవ్రంగా నష్టపోయిన రైతులను ఓదార్చి భరోసా కల్పించారు. రైతులు అధైర్యపడవద్దని, ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టపోయిన రైతుల వివరాలను, పశు సంవర్ధకశాఖ అధికారులు పశువులను కోల్పోయిన రైతుల వివరాలను వెంటనే సేకరించి నివేదిక అందజేయాలని ఆదేశించారు. నీటి విడుదల పై విచారణ జరిపించి బాధ్యుల పైన చర్యలు తీసుకుంటాని రైతులకు హామీ ఇచ్చారు. రైతులకు సమాచారం ఇవ్వకుండా రిజర్వాయర్ గేట్లు ఎత్తిన నీటిపారుదల శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వరద ఉధృతిని అంచనా వేయడంలో వైఫల్యం అయ్యారని, ముందస్తు జాగ్రత్త చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. అధికారుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు. మళ్ళీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం ఆలోచించాలని తెలిపారు. వరద నీరు వెళ్లే కాలువను రెవెన్యూ అధికారులతో సర్వే చేయించి రైతుల సహకారంతో కాలువ వెడల్పు చేయాలని సూచించారు. వరద



ఉధృతికి పూర్తిగా దెబ్బతిన్న కల్వర్టును వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అవసరమైతే ఈజీఎస్ నిధులతో పనులు చేపట్టాలని అందుకు కలెక్టర్ గారితో స్వయంగా మాట్లాడుతానని అధికారులకు తెలిపారు. 15రోజులలో రోడ్డు పనులు పూర్తి చేయాలని అన్నారు. అలాగే శాశ్వత ప్రాతిపదికన వంతెన నిర్మాణానికి సైతం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, పంచాయతీ రాజ్, నీటిపారుదల, పశు సంవర్ధక శాఖ అధికారులతో పాటు తహసీల్దార్, ఎంపిడీవో, ఇతర అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ గేమ్ ఛాంపియన్‌కు ఎంపికైన ముదిగొండ యువతి

### దాతల సహాయం కోసం ఎదురుచూపు.

**ముదిగొండ,నవంబర్ 1, నీలగిరి వార్త.**

ముదిగొండ మండల పరిధిలోని గందసిరి గ్రామానికి చెందిన దివంగత బుయ్య కృష్ణ, తిరపతమ్మ దంపతుల కుమార్తె అయిన ఉమ, క్రీడల్లో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తోంది. ఈ ప్రతిభతోనే ఆమె ఈ నెల 8 నుండి 10వ తేదీ వరకు గోవాలో జరగబోయే నేషనల్ యూత్ గేమ్ ఛాంపియన్‌షిప్కు 'బెస్ట్ ప్లేయర్'గా ఎంపికైంది.జాతీయ స్థాయిలో పోటీపడాలనే కలను నిజం చేసుకునే అవకాశం ఉమకు దక్కింది. అయితే, గోవాకు వెళ్లి ఈ పోటీల్లో పాల్గొనడానికి అవసరమైన ఆర్థిక స్తోమత ఆ కుటుంబానికి లేదు. దీంతో, క్రీడాకారిణి ఉమ




ఇప్పుడు దాతలు, దయగల మనసుల సహాయం కోసం ఎదురుచూస్తోంది.

**జిల్లాకు పేరు తెస్తానంటున్న ఉమ.**

"ఎవరైనా దాతలు నాకు సహాయం అందిస్తే, నేను తప్పకుండా నేషనల్ గేమ్స్‌లో పాల్గొంటాను. నేను అనుకున్నది సాధించి, మన ఖమ్మం జిల్లాకు, ముదిగొండ మండలానికి మంచి పేరు తీసుకొస్తాను" అని ఉమ ఎంతో ఆశతో, ఆత్మవిశ్వాసంతో చెబుతోంది. ఒక ప్రతిభావంతురాలైన క్రీడాకారిణి కేవలం ఆర్థిక సహాయం లేదనే కారణంతో జాతీయ వేదికపై రాణించే అవకాశాన్ని కోల్పోవడం బాధాకరం. ఉమ కలను సాకారం చేసేందుకు, దేశానికి గర్వకారణంగా నిలిచేందుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరుకుందాం.

**సాయం అందించేందుకు వివరాలు:**

బుయ్య ఉమకు ఆర్థిక సహాయం అందించాలనుకునే దాతలు ఈ కింది ఫోన్ పే ) ఢ% గూగుల్ పే ( నంబర్‌ను ఉపయోగించి నేరుగా సాయం చేయవచ్చు:

# వర్షాల వల్ల కలిగిన నష్టాలపై

### శాఖల వారీగా నివేదికలను త్వరగా సమర్పించండి:.

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల కలిగిన నష్టాలపై శాఖల వారీగా నివేదికలు త్వరగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయి తో కలిసి భారీ వర్షాల కారణంగా జిల్లా వ్యాప్తంగా వాటిల్లిన నష్టాల మీద వరంగల్ జిల్లావ్యాప్తంగా, జిల్లాలోని జిడబ్ల్యు ఎంసీ పరిధిలో వివిధ శాఖ ల వారీగా తయారు చేయాల్సిన నివేదికలు, తీసుకోవలసిన చర్యల గురించి అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాల వల్ల జరిగిన నష్టం పై పూర్తిగా నష్టం జరిగిన, పాక్షికంగా నష్టం జరిగిన గృహాల వివరాలు, జలమయమైన గృహాలు, కూలిపోయిన గుడిసెల నష్టం వివరాలను ప్రధానంగా వరంగల్ ఖిలా వరంగల్ నగరాల్లో ఇంటింటికి వెళ్లి నష్టం వివరాలు నమోదు చేసి సోమవారం నాటికి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా జరిగిన పంట నష్టం, మత్స్య సంపద నష్టం, లైవ్ స్టాక్ నష్టం, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి రోడ్లు, జాతీయ రహదారుల, విద్యుత్ కు సంబంధించి పడిపోయిన కరెంట్ పోల్స్, ట్రాన్స్ఫార్మర్స్, జరిగిన విద్యుత్ లైన్ల వివరాలు, ప్రభుత్వ విద్యాసంస్థలు, పాఠశాలలో అంగన్వాడి భవనాలు, కమ్యూనిటీ హాల్స్ గ్రామపంచాయతీ భవనాలకు జరిగిన నష్టం, భారీ మధ్య చిన్న తరహా నీటి పారుదలకు జరిగిన నష్టం, మంచి నీటి సరఫరా ట్యాంకులకు పైప్లైన్ లకు జరిగిన నష్టం వివరాలను ప్రభుత్వం నుండి నిర్దేశించిన ప్రొఫార్మాలు క్షేత్రస్థాయిలో ఫోటోలతో సహా సేకరించి




త్వరితంగా సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.క్లౌడ్ బరస్ట్ నిత్యకృత్యమైనందున ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వానికి సమర్పించుటకు గాను జిల్లా, మండల స్థాయి తాత్కాలిక, శాశ్వత, చేపట్టే ఉపశమన చర్యలపై కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ సూచించారు. బల్దియా కమిషనర్ చాహత్ బాజ్పాయ్ మాట్లాడుతూ వరంగల్ నగరం లో భారీ వర్షాలకు చేరడం వల్ల అనేక కాలనీలలోని గృహాలు జలమయ్యాయని, వాటి వివరాలతో పాటు నగరంలోని రహదారులు , నష్టం ఫిల్టర్ బెడ్లలో మోటార్లకు జరిగిన నష్టం కమ్యూనిటీ బావులు నీటి సరఫరా కు జరిగిన నష్టం వివరాలు కూడా అధికారులు సేకరించాలని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, ఆర్డీవోలు సుమ, ఉమారాణి సంబంధిత శాఖల తదితరులు పాల్గొన్నారు.

# వరద ముంపు నివారణకు చర్యలు చేపట్టండి

### నగర మేయర్ గుండు సుధారాణి.

### కమిషనర్ తో కలిసి భద్రకాళి బండ్ సందర్శన.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరద ముంపు నివారణకు తగు చర్యలు చేపట్టాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం భద్రకాళి బండ్ రామన్నపేట వైపు ప్రాంతం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ సందర్శించి సమగ్రవంత నిర్వహణకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తుఫాను ప్రభావం వల్ల 29 వ డివిజన్ రామన్న పేట లోని పలు కాలనీలు నీట మునగడం జరిగిందని భద్రకాళి బండ్ లోని వరద నీటి ప్రవాహం రామన్న పేట వైపు మరలడం వల్ల ఈ ప్రాంతం లోని లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయని ఇట్టి సమస్య నివారణకు సరియగు ప్రత్యామ్నాయాన్ని ఇంజనీరింగ్ అధికారులు చూపాల్సిన అవసరం ఉందని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ రవి కుమార్ డి ఈ రాగి శ్రీకాంత్ సానిటరీ సూపర్ వైజర్ గోల్కొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వరద ప్రభావిత బాధితులకు ఆర్థిక సహకారం

### నగర మేయర్ గుండు సుధారాణి.

### 29 వ డివిజన్ లో వరద ప్రభావిత ప్రాంతాల్లో మేయర్ క్షేత్ర స్థాయి పర్యటనలు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు వరద ప్రభావిత బాధితులకు ఆర్థిక సహకారం అందించబడుతు. చర్యలు తీసుకోవాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి తెలిపారు. నగర మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29 వ డివిజన్ లోని ఎస్ సి కాలనీ, బాటీ ఫంక్షన్ హాల్ ప్రాంతం రఘునాథ కాలనీ ప్రాంతాల్లో శనివారం క్షేత్ర స్థాయి లో సందర్శించి సమగ్రవంతం గా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వరదల బాధితులకు ఆపన్న హస్తం అందించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం నగరం లో తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి బాధితులకు భరోసా కల్పించారని, వరద వెల్లిపోయిన అనంతరం కాలనీ లలో గృహాల్లో బురద తో పాటు చెత్త చెదారం వర్షం వల్ల నీళ్ళ లో కొట్టుకు వచ్చిన వస్తువులు, క్రిమి కీటకాలు తొలగించుటకు అధికారులు అవసరం మేరకు యంత్రాలు సిబ్బందిని వినియోగించి యుద్ధ ప్రతిపాదికన పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అన్నారు. వరద ప్రభావం వల్ల దెబ్బతిన అంతర్గత రోడ్లు డ్రైన్ లకు సంబంధించిన అంచనాలను తయారు చేయాలని ఎస్ ఈ ని మేయర్ ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశం మేరకు భారీ వర్షాల వల్ల కూలిపోయిన ఇళ్లకు బాధితులకు నష్టపర పరిహారం అందజేయాలన్నారు. ముఖ్యమంత్రి సూచించినట్లు వరద ప్రభావానికి గురైన



దారిద్ర్య రేఖకు దిగువనున్న కుటుంబాలకు ఒక నెల రేషన్ సరుకులు అందివ్వాలని, కూలిపోయిన ఇండ్లకు రూ.15 వేలు నష్టపరిహారం అందించేందుకు డివిజన్ లలో ముంపుకు గురైన గృహాల సమగ్ర సమాచారాన్ని తహసీల్దారులు వార్డు అధికారులు క్షేత్ర స్థాయిలో లో సంయుక్తంగా పరిశీలించి నమోదు చేసి నష్టాన్ని అంచనా వేయాలని పూర్తి స్థాయి పరిశీలన అనంతరం ఆయా గృహ యజమాన్యాలకు ప్రభుత్వం పరిహారాన్ని చెల్లిస్తుందని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఈ సత్యనారాయణ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈఈ రవి కుమార్ ఆర్ఓ శ్రీనివాస్ డిఈ రాగి శ్రీకాంత్ ఆర్ ఐ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి జిల్లా అధ్యక్షుడి అన్న కూతురు వివాహ మహోత్సవంలో పాల్గొన్న

### వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శనివారం నగరంలోని కళ్యాణ మండపంలో జరిగిన శుభకార్యంలో వరంగల్ జిల్లా బిజెపి ప్రెసిడెంట్ గంటా రవికుమార్ అన్న కూతురు శ్రీనివాస్ కూతురు అమిత శ్రీపాల్ రెడ్డి వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# వైరాలో పోలీస్ ఆధ్వర్యంలో 2 కే రన్

/నీలగిరి వార్త/ వైరా:

ఏక్తా దివాసులో వైరాలో పోలీసులు ఆధ్వర్యంలో రింగ్ రోడ్ నుంచి పాత బస్టాండ్ వరకు 2కె రన్ ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ఎస్ఐ పుష్పాల రామారావు మధిర టౌన్ ఎస్ఐ రమేష్ తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు అక్కడ నుంచి ప్రారంభమైన 2కే రన్ కార్యక్రమం వైరా పాత బస్టాండ్ వరకు కొనసాగింది ఈ కార్యక్రమంలో పలువు రూ జర్నలిస్టు లు పోలీసులు విద్యార్థులు రాజకీయ నాయకులు పాల్గొన్నారు



# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ చైర్మన్..

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం...

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల రైతులు ఉపయోగించుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కొన్నారు. శనివారం మార్కెట్ యార్డులో సింగారెడ్డి పాలెం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి మద్దతు ధర 2389 రూపాయలు మరియు కామన్ గ్రేడ్ కి 2369 రూపాయలు ప్రభుత్వం అందజేస్తుంది. కావున రైతులు తమ ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రంలో అమ్ముకొని ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందవలసిందిగా కోరడమైనది.ఈ కార్యక్రమంలో తహసిల్దార్, వెంకటేశ్వర్లు మండలం వ్యవసాయ అధికారి, రాధా ఏఈఓ అరవింద్ మార్కెట్ కార్యదర్శి, పంతులు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భద్రయ్య, బొందయ్య, వెంకన్న, భాస్కరరావు,డీసీఎంఎస్ స్టాఫ్ నవీను పాల్గొన్నారు..



# 27 సంవత్సరాల క్రితం ప్రమాదం లో మృతి చెందిన వారి కుటుంబాలకు న్యాయం జరిగేలా కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ పాలేరు నియోజకవర్గ

సేవాదళ్ అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు.

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం....

ఖమ్మం జిల్లా ఖమ్మం రూరల్ మండలం వెంకటగిరి సమీపంలో 21-9-1998 సంవత్సరం లో జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో కొత్తపల్లి వెంకటేశ్వరరావు అనే వ్యక్తి మృతి చెందారు. కేసును పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు బచ్చలకూరి నాగరాజు బాధితులకు న్యాయం జరగాలనే ఉద్దేశం తో చొరవ తీసుకుని లాయర్ ఆకుల శేఖర్ ని ఏర్పాటు చేసి కేసును ముందుకు తీసుకెళ్లారు. ఎట్టకేలకు మృతుని కుటుంబానికి న్యాయం జరిగింది. కార్మిక సహాయ కమీషనర్ ఖమ్మం కోర్ట్ మృతునికి నష్ట పరిహారం చెల్లించాలని తీర్పు ఇచ్చింది. దీంతో బాధితులకు అనుకూలంగా తీర్పు రావడం తో కేసును ముందుకు తీసుకుపోయి తమ కుటుంబాలకు న్యాయం జరిగేలా చూసిన బచ్చలకూరి నాగరాజు కి వారు కృతజ్ఞత తెలియజేసారు.కొత్తపల్లి వెంకటేశ్వరరావు భార్య నాగమణి, తల్లి భద్రమ్మ కు 2,81,321 (రెండు లక్షల ఎనభై ఒక వేల మూడు వందల ఇరవై ఒక రూపాయలు)నష్టపరిహారంను కార్మిక అధికారి ఏసీ కృష్ణవేణి అందించారు.ఈ కార్యక్రమములో కొరట్లగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కొత్తపల్లి సుబ్బారావు, కోరట్లగూడెం మాజీ సర్పంచ్ షేక్ జహీరాభి, బచ్చలకూరి ఉదయ్ ప్రతాప్, కొత్తపల్లి సాయి పాల్గొన్నారు...



# మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డ ముగ్గురు యువకులు

ఖమ్మం జిల్లా. నీలగిరి వార్త వైరా/(కొణిజర్ల )

వైరా మున్సిపాలిటీ 20వ వార్డులో పరిధిలో బీసీ కాలనీ సమీపంలో ఓ ఇంటి మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడ్డ ముగ్గురు యువకులు. కొనిజర్ల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినబాధితురాలు కుటుంబ సభ్యులు విచారణ చేపట్టిన ఎస్ఐ సూరజ్




# స్థానిక నేలకొండపల్లి పోలీస్ స్టేషన్లో రెండు లక్షల రూపాయల సెక్టార్ హాల్ నిర్మాణం



నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం...

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల స్థానిక పోలీస్ స్టేషన్లో రెండు లక్షల రూపాయల సెక్టార్ హాల్ నిర్మాణంను శ్రీ కన్యకా పరమేశ్వరి అధ్యక్షులు కొత్త శారదా దేవి సంయుక్త సహకారాలతో ప్రారంభించడం జరిగినది.. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు , ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రేగురి హనుమంతరావు, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ ఖమ్మం బి తిరుపతిరెడ్డి, కూసుమంచి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి సంజీవ్, ముదిగొండ సర్కిల్ ఇన్స్పెక్టర్, మురళి, ఖమ్మం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజు, నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి సంతోష్, సహాయ సహకారాలు అందించినటువంటి ఆఫీసర్స్ గ్రేటర్ నేలకొండపల్లి అధ్యక్షులు డాక్టర్ నాగు బండి శ్రీనివాసరావు, 20 23 నేలకొండపల్లి అధ్యక్షులు బోనగిరి రామ శేషయ్య , శ్రీ కన్యకా పరమేశ్వరి అధ్యక్షులు కొత్త శారద దేవి, షరాబూ పవన్, కనమర్లపూడి శ్రీధర్, రేగూరి వాసవి, దోసపాటి చంద్రశేఖర్, కొత్త రమేష్, తెల్లాకుల అశోక్ జయశ్రీ, దోసపాటి ఉషారాణి, అత్తులూరి నాగలక్ష్మి, కొత్త కరుణ, కురువెళ్ళస్వాతి, వనిత భక్తరామ దాస్ అధ్యక్షులు కొత్త నవ్య అధ్యక్షులు క్రాంతి కిరణ్ , వాసవి భవన అధ్యక్షులు మాటూరు సుబ్రహ్మణ్యం ఎర్ర నాగేశ్వరరావు వాసవి క్లబ్ సభ్యులు నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూస సీతారాములు , నెల్లూరు భద్రయ్య పిఎస్ నేలకొండపల్లి స్టాఫ్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు ప్రజా సౌకర్యార్థం సీసీ కెమెరాలకు రెండు మానిటర్లు పోలీస్ శాఖ వారు అడిగిన వెంటనే జిల్లా గవర్నర్ గారు మాట్లాడుతూ రెండు మానిటర్లు అతి త్వరలో పోలీస్ స్టేషన్ కి ఇస్తామని వాగ్దానం చేశారు

# బాణాపురం తండాకు గర్వకారణం: 40 ఏళ్ల సేవా భారతికి ముగింపు.

**తేజవత్ నాగేశ్వరరావు పదవీ విరమణ: నిబద్ధత, క్రమశిక్షణకు నిదర్శనం, యువతకు ఆదర్శం.**

ముదిగొండ, నవంబర్ 1 (నీలగిరి వార్త):

ముదిగొండ మండలంలోని మారుమూల ప్రాంతమైన బాణాపురం తండా నుంచి ప్రభుత్వ సేవల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించిన తేజవత్ నాగేశ్వరరావు తమ 40 సంవత్సరాల 8 నెలల సుదీర్ఘ అంకితభావ సేవకు నేటితో విజయవంతంగా ముగింపు పలికారు. కేవలం ఒక ఉద్యోగిగానే కాకుండా, తమ గ్రామం నుంచే ప్రభుత్వ కొలువును సాధించిన మొట్టమొదటి వ్యక్తిగా ఆయన బాణాపురం తండా చరిత్రలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు.

**ప్రారంభం నుండి ఉన్నత స్థాయి వరకు.**

1985లో వాజేడులో తన వృత్తి జీవితాన్ని ప్రారంభించిన నాగేశ్వరరావు, ప్రతీ అడుగులోనూ నిబద్ధతను ప్రదర్శిస్తూ క్రమంగా పదోన్నతులు పొందారు. చివరకు, భద్రాద్రి కొత్తగూడెం మెడికల్ కాలేజీలో ఏవో (అసిస్టెంట్ ఇంజనీర్) వంటి కీలక హోదాలో సేవలందించారు. ఆయన సేవా కాలమంతా నిజాయితీ, క్రమశిక్షణ అనే రెండు ప్రధాన లక్షణాలకు ప్రతీకగా నిలిచింది. తోటి సిబ్బందికి మార్గదర్శిగా, ఉన్నతాధికారులకు నమ్మకస్తుడిగా ఆయన తమ విధులను అత్యంత సమర్థవంతంగా నిర్వహించారు.

**సహచరుల అభినందనలు**

పదవీ విరమణ సందర్భంగా మెడికల్ కాలేజీ ప్రాంగణంలో జరిగిన వీడ్కోలు సభ కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సహచరులు మరియు సిబ్బంది మాట్లాడుతూ, "నాగేశ్వరరావు మాకు ఒక ఉద్యోగిగా కంటే, ఒక ఆదర్శ గురువుగా నిలిచారు. క్లిష్ట సమయాల్లో కూడా ఆయన ప్రశాంతత, అంకితభావం మా అందరికీ ప్రేరణ" అని కొనియాడారు. వారి ప్రశంసలు ఆయన వ్యక్తిత్వాన్ని, వృత్తిపరమైన నిబద్ధతను కళ్లకు కట్టాయి.

**తండా యువతకు స్ఫూర్తి మూలం.**

బాణాపురం తండా నుంచి పెద్ద సంఖ్యలో హాజరైన గ్రామ ప్రజలు, బంధువులు, పెద్దలు, నాయకులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఒక మారుమూల ప్రాంతం నుంచి వచ్చి ఉన్నత ప్రభుత్వ స్థానాన్ని చేరుకోవడం ద్వారా, "ప్రభుత్వ రంగంలో స్థిరపడడం అనేది కేవలం కల కాదు, కృషి ఉంటే సాధ్యమే" అని తండా యువతకు దిశానిర్దేశం చేసిన ఘనత నాగేశ్వరరావు దేనని అందరూ ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు.తన నాలుగు దశాబ్దాల సేవతో బాణాపురం తండా పేరు ప్రఖ్యాతులు పొందేలా చేసిన తేజవత్ నాగేశ్వరరావు, పదవీ విరమణ తర్వాత కూడా సమాజానికి, యువతకు తమ అనుభవంతో మరిన్ని సేవలు అందించాలని ఆశిస్తూ, వారంతా ఆయనకు ఉజ్వలమైన భవిష్యత్తును కాంక్షించారు.







# హలో దళితుడా చలో హైదరాబాద్ నిరసన కార్యక్రమం

**మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు హైదరాబాద్ బయలుదేరిన ఎమ్మార్పీఎస శ్రేణులు. జై భీమ్ నినాదాలతో బయలుదేరిన ముత్తారం ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ.**

ముదిగొండ,నవంబర్ 01, నీలగిరి వార్త.

సిజే సుప్రీం కోర్ట్ జడ్జి గవాయి పై దాడి జరిగిన నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ప్రతి చర్యగా తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాదులోని నిరసన కార్యక్రమం పిలుపు నివ్వడం జరిగింది. ఈ పిలుపును స్వాగతిస్తూ ముదిగొండ మండలం ముత్తారం ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు కుక్కలు గోపి ఆధ్వర్యంలో మొదటిగా బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జై భీమ్ నినాదాలతో మందకృష్ణ మాదిగ ఆశయాలను కొనసాగిస్తామంటూ నిరసన కార్యక్రమానికి అధిక సంఖ్యలో ఎమ్మార్పీ ఎస్ శ్రేణులు హైదరాబాదుకు బయలదేరారు. కుక్కల గోపి మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నిరసన కార్యక్రమానికి యువత బయలుదేరటం ఎంతో సంతోషాన్నిచ్చిందని భవిష్యత్తులో ఇలాంటి దాడులు దళిత జాతి పై జరగకుండా ఉండేందుకు ప్రతి చర్యగా ఈ నిరసన కార్యక్రమం తల పెట్టినందుకు మందకృష్ణ మాదిగకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ నిరసనతో దళితులపై దాడులు జరగకుండా ఉంటాయని యావత్తు భారతదేశం హైదరాబాద్ వైపు చూసే విధంగా మందకృష్ణ మాదిగ ఈ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ ఉపాధ్యక్షుడు నారపొంగు శ్రీను, నార పొంగు కిరణ్,నారా పొంగు నాగరాజు, కాల పొంగు శ్రీను, నాదెండ్ల అశోక్, కుక్కల రవి, బొడ్డు రవి,నారా పొంగు ఉపేందర్, లంజపల్లి గోపి, నార పొంగు చంటి, కుక్కల అనిల్ లంజపల్లి వెంకన్న, కాలెపొంగు దేవయ్య, చుంచు సైదారావు, రాయబారపు బాబు, లంజపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# పాలకుల తప్పిదం వల్లే నగరానికి భారీ వర్షాల వల్ల ముప్పు.

**సీఎం పర్యటన వల్ల ముంపు బాధితులకు ఒరిగిందేమీ లేదు. ఇప్పటికైనా ముంపు ప్రాంతాల పై శాశ్వత పరిష్కారాలు చేపట్టాలి.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శనివారం ఓ సిటీ లోని ఎర్రబెల్లి ప్రదీప్ రావు క్యాంప్ కార్యాలయం నందు నిర్వహించినటువంటి మీడియా సమావేశంలో ప్రదీప్ రావు మాట్లాడుతూ వర్షభావంతో వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని పలు కాలనీలు నీట మునిగిన పట్టించుకోని మీకు రాష్ట్ర మంత్రిగా కొనసాగే హక్కు లేదు.వరంగల్ తూర్పు నియోజకవర్గంలోనూ తీవ్ర వరద ప్రభావానికి గురైన మైసయ్య నగర్, బీఆర్ నగర్, ఎన్ఎన్ నగర్, శివ నగర్, పెరుక వాడ, సంతోషిమాత కాలనీ, ఎస్సార్ సహా పలు కాలనీలు వరంగల్ తూర్పు నియోజకవర్గంలోనూ భారీ నష్టం వాటిల్లినా ఇటు వైపు కన్నెత్తి చూడని రేవంత్ రెడ్డి వరంగల్ తూర్పు మొత్తం అతలాకుతలమ్మాయి బాధితులు నీట మునిగితే సీఎం పక్కన ఫోటోలకు ఫోజులిస్తున్నారు. మంత్రిగా ఉండి వరంగల్ తూర్పు నియోజకవర్గం ఏం తెచ్చారో తెలుపండి. నియోజకవర్గ ప్రజలను నిండా ముంచిన నీకు ఆ పదవిలో కొనసాగే నైతిక హక్కు లేదు. వరంగల్ తూర్పు నియజకవర్గం పై సిఎం రేవంత్ రెడ్డి కి స్థానిక మంత్రి కొండ సురేఖ కు పట్టిపింపు లేధు .మీ ధంధాలు పక్కన పెట్టి ప్రజలను పట్టించుకోండి .హానుమకొండ సిఎం వచ్చిన వరంగల్ కి రాలేధు అంటే మీకు పరపతి లేధు అనేధి తేటతెల్లం అయింధి వర్షా భావంతో నష్టపోయిన రైతులకు రాష్ట్ర ముఖ్యమంత్రి గారు 10 వేలు నష్టపరిహారమని ప్రకటించారు, కానీ ఒక రైతుకు ఒక ఎకరానికి 50వేల రూపాయలు పెట్టుబడే అయితది. మీరు ఇచ్చేది ఎంత. రైతులకు తక్షణమే ఎకరానికి 50 వేల రూపాయలు ఇవ్వాలి.

నగరంలో వరద ముప్పుకు గురైన ప్రజలకు తక్షణమే 25 వేల నష్టపరిహారం అందించాలి.ఈ యొక్క మీడియా సమావేశంలో వీరితోపాటు మాజీ పార్లమెంట్ సభ్యులు సీతారాం నాయక్ , మాజీ శాసనసభ్యులు శ్రీ వన్నాల శ్రీరాములు , ఆరూరి రమేష్ , కొండేటి శ్రీధర్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ కుసుమ సతీష్ , శ్రీ వన్నాల వెంకటరమణ గారు, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్ గారు తదితర మండల అధ్యక్షులు డివిజన్ అధ్యక్షులు మోర్చాల అధ్యక్షులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# కరీంనగర్ నారాయణ హై స్కూల్ లో ఘనంగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్...,

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్తబీ

పట్టణంలో ప్రముఖ విద్యా సంస్థ అయిన నారాయణ హైస్కూల్లో విద్యా సంవత్సరంలోని టర్మ్ -1 ముగింపునకు అనుసంధానంగా విద్యార్థి కేంద్రీత విద్యకు నూతన నాందిగా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది,ఏటీఎం అన్నం చైతన్య రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రోగ్రాం ని ప్రారంభించారు అనంతరం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం మరియు ప్రాముఖ్యతని ప్రిన్సిపల్ ఎల్లాల భాస్కర్ రెడ్డి వివరిస్తూ విద్యార్థులు టర్మ్-1 లో నేర్చుకున్న పాఠ్యాంశంలోని ప్రతి విషయాన్ని తల్లిదండ్రుల సమక్షంలో యొక్క చదువు సాధనను తామే ప్రదర్శించే కార్యక్రమంగా పేర్కొన్నారు.అంతేకాకుండా స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ అనే ప్రత్యేక ప్రోగ్రాం ద్వారా విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని మరియు భవిష్యత్తులో సమాజంలో ఆత్మనిర్భరులుగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తుందని వారియొక్క అవగాహన,ఆత్మవిశ్వాసం, కమ్యూనికేషన్ స్కిల్స్ , ప్రెసెంటేషన్ నైపుణ్యాలన్నీ ఆచరణలో చూపించడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు,అంతేకాకుండా నారాయణ స్కూల్ లో జరిగే ఇటువంటి ఆవిష్కరణత్మక కార్యక్రమాలు తమ పిల్లలలో మెరుగుపడుతున్న విద్యాభివృద్ధికి ఇది ఒక శాస్త్రీయ నిదర్శనంగా నిలుస్తుందని మేధావి వర్గాలకు చెందిన తల్లిదండ్రులు నారాయణ విద్యా సంస్థలను



కొనియాడారు.కార్యక్రమంలో తెలంగాణ నారాయణ విద్యాసంస్థల యొక్క జిఎం గోపాల్ రెడ్డి డీజీఎం వెంకటరమణారెడ్డి కోఆర్డినేటర్ రవళి వైస్ ప్రిన్సిపల్ శిరీష,శ్వేత, ఏడి సంపత్ విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

హన్మాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి






జిల్లాలోని ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం హన్మాజీ పేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇంచార్జి కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పీ హెచ్ సీ లో సిబ్బంది హాజరు, ఓపీ, మందుల రిజిస్టర్, వ్యాక్సిన్ గది, మందులు ఇచ్చే గదిని పరిశీలి ంచారు. దవాఖానలో అందుతున్న వైద్య సేవలపై రోగుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ గర్భిణీలు అందరూ ప్రభుత్వ దవాఖానల్లో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలని, ఇక్కడ అందుతున్న సేవలు, వసతులపై అవగాహన కల్పించాలని నిరంతరం పరీక్షలు చేసి వైద్యం అందించాలని సూచించారు. సర్కార్ దవాఖానల్లోనే ప్రసవాలు చేసుకునేలా ప్రోత్సహి ంచాలని పేర్కొన్నారు. ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించి, సీజనల్ వ్యాధులు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పై ఆసుపత్రికి వచ్చే వారికి ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

# ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి..

క్యాదాసిప్రభాకర్అధ్యక్షులు..తెలంగాణ అంబేద్కర్ యువజనసంఘంకరీంనగర్

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త



కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల ప్రభావం ఎంత తీవ్రంగా ఉందో తెలిసిందే... పలు మండలాల్లో పంట పొలాలు పూర్తిగా నీటమునిగిపోయాయి. పంటలు పాడైపోయాయి. విత్తనాలు కుళ్లిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో వాగులు వంకలు ఉప్పొంగి వ్యవసాయ భూములు చెరువుల్లా మారిపోయాయి..రైతులు ఎంతో కష్టపడి వేసిన పంటలు వరి, మక్క, పత్తి, మిర్చి, సోయాబీన్, ఎర్రగడ్డ వర్షాల వల్ల పూర్తిగా నాశనం అయ్యాయి. పశువులకు మేత దొరకడం లేదు. విత్తనాలు, ఎరువులు వేసేందుకు రైతులు రుణాలు తీసుకున్నారుబీ ఇప్పుడు ఆ పంటలు పాడవడంతో వారిపై రుణభారం మరింతగా పెరిగిపోయింది. కేవలం వ్యవసాయ నష్టం మాత్రమే కాదు మన గ్రామీణ ఆర్థిక వ్యవస్థనే కుదిపేసిన దెబ్బ. రైతు ఆదాయం లేకపోతే మార్కెట్ ఆగిపోతుంది, చిన్న వ్యాపారులు, కార్మికులు, ట్రాక్టర్ డ్రైవర్లు, మజ్దూర్లు అందరూ ఇబ్బందులు పడతారు.పరిస్థితుల్లో, ప్రభుత్వం రైతుల పట్ల దయతో, చురుకైన చర్యలతో ముందుకు రావాలని తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం పక్షాన కోరుతున్నాం.

# ఏకోపాధ్యాయ పాఠశాలలకు నిధులివ్వాలి: "టి.టి.యు." డిమాండ్.

నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:ది

రాష్ట్రంలోని ఏకోపాధ్యాయ పాఠశాలలకు నిధులను మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ టీచర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు టి.టి.యు. కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎం.డి. ముజిబొద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాంబ్లె గోపాల్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పాండ్రె శ్రీనివాసులు ఒక ప్రకటన విడుదల చేసారు.రాష్ట్రంలో ఒకటి నుంచి పది మంది విద్యార్థుల వరకు ఉన్న ఏకోపాధ్యాయ ప్రాథమిక పాఠశాలలకు మొదటి విడత 50 శాతం కాంపోజిట్ స్కూల్ గ్రాంట్ ను విడుదల చేయకపోవడం శోచనీయమని అన్నారు. నిధులను విడుదల చేసినట్టు ఉత్తర్వులను విడుదల చేసినప్పటికీ పాఠశాలల ఖాతాల్లో మాత్రం నిధులు జమ కాలేదని తెలిపారు. ఇప్పటికైనా పాఠశాల విద్యాశాఖ సంచాలకులు వెంటనే స్పందించి స్కూల్ గ్రాంట్ ను విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.



# ప్రచారంలో దూసుకుపోతున్న బిజెపి నాయకులు: పాల్గొన్న డాక్టర్ పైడి ఎల్లారెడ్డి

గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బిజెపి అగ్ర నాయకులు మరియు డాక్టర్ పైడి ఏల్లారెడ్డి.

నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి

హైదరాబాద్ లో జూబ్లీహిల్స్ లో ఎన్నికల భాగంగా బోరబండ రెహమాత్ నగర్ లో ఓటర్ల కార్యశిలా జాబితా సమావేశంలో రెహమత్ నగర్ ప్రబారి (మాజీ మెదక్ జిల్లా అధ్యక్షుడు) గడ్డం శ్రీనివాస్ మరియు స్టేట్ ఎగ్జిక్యూటివ్ మహిళా మోర్చా బంగారు శృతి తో బీజేపీ ఎల్లారెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.



# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై రివ్యూ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని అన్ని జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ సమావేశంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఎన్నికల రిజిస్టరింగ్ అధికారులు పాల్గొన్నారు.గత శనివారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ అనంతరం ఇప్పటి వరకు జిల్లాల వారీగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాల పురోగతిపై సమీక్ష చేపట్టారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ విక్టర్, సంబంధిత విభాగాల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు..సమీక్షా సమావేశంలోమ్యాపింగ్ కార్యక్రమాఎన్ని బి ఎల్ ఓ లు, సూపర్వైజర్లు పోలింగ్ కేంద్రకవారిగా పకడ్బందీగా నిర్వహించాలనిక్యాటగిరి వారిగా ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని ఆన్నారు.




# తెలంగాణ చౌక్ లో సీఎంరేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం...

రేవంత్ రెడ్డి బే షరతుగా క్షమాపణ చెప్పాలి..

బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్..

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారతదేశ సైనిక శక్తిని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం పట్ల కరీంనగర్ బిజెపి శ్రేణులు ఆందోళన చేపట్టారు. శనివారం సాయంత్రం కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఎన్నికల కోసం ఓవర్గం ఓట్ల కోసం మన దేశాన్ని మన సైనికులను ఘోరంగా అవమానించారని ఆయన మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో మైనార్టీలను ప్రసన్నం చేసుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగజారి ఇండియన్ ఆర్మీ పై వ్యాఖ్యలు చేయడానికి సిగ్గుండాలన్నారు. ఆపరేషన్ సింధూర్, ఇండియన్ ఆర్మీ ని అవమానించే రీతిలో మాట్లాడినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు గుగ్గిల రమేష్, వసల రమేష్, అసెంబ్లీ కన్వీనర్ దుబ్బల శ్రీనివాస్, కార్పొరేటర్ కొలగని శ్రీనివాస్,అనూప్,బండ రమణ రెడ్డి,మీడియా కన్వీనర్ కటకం లోకేష్ ,మైనార్టీ మోర్చా నాయకులు మహమ్మద్ ముజ్జీబ్,పర్వేజ్, బల్బీర్ సింగ్,ఎర్రోళ్ల ప్రదీప్ కుమార్,హరిప్రసాద్, పదం శివరాజ్,బండారు గాయత్రి,కొత్తపల్లి యువమోర్చ నాయకులు మునిగంటి కుమార్ , గుండరపు సంపత్ , ఉప్పరపెల్లి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు కుంట తిరుపతి,ఆనంద్,ప్రశాంత్,కొత్తపల్లి పట్టణ అధ్యక్షుడు ముత్తునూరి హరీష్,చాడ ఆనంద్,అనుముల సంపత్,ప్రవీణ్, సాయి,కొడిత్యాల సురేష్, మల్లేష్ మరియు తదితరులు పాల్గొన్నారు..



# మున్సిపల్ అధికారులు అనధికార కట్టిన అంతస్తులు సీజ్..

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:

కరీంనగర్ ముకరంపూర్ లో ఏలాంటి పర్మిషన్ లేకుండా నిర్మించిన బిల్డింగ్ అంతస్తును.. మున్సిపల్ అధికారులు..హైకోర్టు ఆదేశాల మేరకు డబ్ల్యూ.పీ. నం. 31663/2025 ప్రకారం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ముఖరంపురాలోని టి. శంకర్‌కు చెందిన భవనంలోని అనధికార నాలుగో అంతస్తును సీజ్ చేశారు.చర్యను అసిస్టెంట్ సిటీ ప్లానర్లు శ్రీధర్ ప్రసాద్, వేణు, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్లు రాజ్ కుమార్, సాంధ్య, అలాగే టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీయర్లు నదియా ఇష్రత్, సయ్యద్ ఖాదర్ అహ్మద్ పర్యవేక్షణలో చేపట్టారు. సైట్‌ను పరిశీలించిన అనంతరం, కోర్టు ఆదేశాల ప్రకారం మున్సిపల్ కార్పొరేషన్ తగిన చట్టపరమైన చర్యలు తీసుకున్నారు.




# అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి..

ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం చెల్లించాలి..

తడిసిన ధాన్యం ఏ స్థితిలో ఉన్న వెంటనే కొనుగోలు చేయాలి...

కొత్తపల్లి మండలఅధ్యక్షుడు కుంట తిరుపతి..

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:

అకాల వర్షానికి కొత్తపల్లి మండలంలో పంట నష్టపోయిన రైతులను యుద్ధ ప్రాతిపదికన ఆదుకోవాలని, తడిసిన ధాన్యం ఏ కండిషన్లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని బిజెపి కొత్తపల్లి మండల అధ్యక్షులు కుంట తిరుపతి డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం రోజున కొత్తపల్లి తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతులను ఆదుకోవాలని ఆందోళన కార్యక్రమం చేపట్టి, ఎమ్మార్వో కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కుంట తిరుపతి మాట్లాడుతూ మెంథా తుపాను రైతులకు కన్నీరు మిగిల్చిందని, వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. చేతికి వచ్చిన పంట పూర్తిగా దెబ్బతిందని, అనేక ప్రాంతాల్లో పంట పొలాలు నీటిలో మునిగిపోయాయని, వడ్ల కుప్పలు వరద తాకిడికి కొట్టుకపోయి రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లడంతో రైతాంగం దిక్కు తోచని స్థితిలో ఉందన్నారు. ధాన్యం తడిసిపోవడం, పంటలు నేలరాలిపోవడం, వరదల్లో కొట్టుకుపోవడం చూసి రైతులు తీవ్ర మనోవేదనకు గురయ్యారని తెలిపారు. ఆరుగాలం శ్రమించి కోతకు సిద్ధమైన పంట నీటిపాలైందని, రైతుల కష్టం వృథా అయి, వారికి కన్నీళ్లను మిగిల్చిందన్నారు. యూరియా, విత్తనాలు దొరకక, రైతు భరోసా ఆలస్యమై, ఇప్పటికే రైతులు ఇబ్బంది పడ్డారని , మళ్లీ ఈ తుఫాను దెబ్బతో రైతుల బాధ వర్ణాతీతంగా మారిందని , వారిని మానవతా దృక్పథంతో ఆదుకోవాలి అని ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యంగా కొనుగోలు కేంద్రాల కు పంటను తీసుకువచ్చిన అటువైపుగా అధికారులు రాలేని పరిస్థితులు , పంట కొనుగోలు చేయలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర?



# జక్కుల సంతోష్ కుమార్ బాధ్యతల స్వీకరణతో బీసీ సంక్షేమానికి కొత్త ఊపు

గ్రామస్థాయి నుండి బీసీల అభివృద్ధికి పోరాటం చేస్తా.... జక్కుల సంతోష్ కుమార్. జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల ఇన్చార్జిగా సంతోష్ రాకతో నూతనశకం ప్రారంభమైంది.ముదిరాజ్ సంఘం తరపున ఎన్నో పోరాటాలు చేసిన అనుభవం ఉన్న నేతకు పట్టం.అవిశ్రాంత పోరాటం చేసిన ముదిరాజ్ యువ నాయకునికి మండల స్థాయిలో కీలక బాధ్యతల నేపథ్యంలో సర్వత్ర ప్రశంసలు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**



బీసీ వర్గాల అభ్యున్నతి, సంక్షేమం కోసం కృషి చేస్తున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘంలో కొత్త ఊపిరి నింపే విధంగా ఇటీవల కీలక నియామకం జరిగింది.జిల్లా అధ్యక్షులు చింతల శంకర్ నేత చేతుల మీదుగా శనివారం ఎల్లారెడ్డి మండల ఇంచార్జిగా జక్కుల సంతోష్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చింతల శంకర్ నేత మాట్లాడుతూ బీసీ వర్గాల అభివృద్ధి కోసం గ్రామ స్థాయి నుండి పోరాడే నాయకులు కావాలి. సంతోష్ లాంటి యువ నాయకులు సంఘాన్ని మరింత బలపరుస్తారు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జక్కుల సంతోష్ కుమార్ (వెల్లుట్ల) మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఇచ్చిన ఈ అవకాశాన్ని ప్రజా సేవకు వేదికగా మార్చుకుంటాను. ఎల్లారెడ్డి మండలంలోని ప్రతి బీసీ కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తాను అని తెలిపారు. ఈ నియామకంతో ఎల్లారెడ్డి మండలంలో బీసీ సంక్షేమ కార్యక్రమాలకు కొత్త దిశ లభించనున్నదనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

# పారిశుద్ధ కార్మికుడి కుటుంబానికి పరామర్శించి ఆర్థిక సాయం అందజేత

- టిపిసిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలోని హరిజనవాడకు చెందిన కొత్తూరి కిషన్ కుమారుడు, కొత్తూరి నరేష్,అనారోగ్యంతో చనిపోగా టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి శనివారం హరిజనవాడలో ఇంటికి వెళ్లి పరామర్శించి కొత్తూరి నరేష్ కుటుంబానికి రూ.20,000 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు అలాగే గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వారి కుటుంబాలకు ఎల్లవేళలా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, తాజా మాజీ కౌన్సిలర్లు, పొదల,పంపరి శ్రీనివాస్,జూలూరి సుధాకర్,పిడుగు సాయిబాబా మమత, పొదల రాజు,సలీం,గడ్డమీది మహేష్,మామిళ్ళ రమేష్, కిరణ్, కోటేశ్వర్,యూత్ సభ్యులు,నర్సుల మహేష్, మున్ను, గౌస్, శశి,హైమద్ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ఉన్నారు.



# అత్యాచార నిందితున్ని పట్టుకున్న పోలీసులు

- పోలీస్ అధికారులకు సన్మానం.
- బాధిత మహిళకు అండగా ఉంటాం ఎస్సీ ఎస్టీ చైర్మన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరీద్ పేట్ గ్రామంలో 26/10/2025 ఆదివారం రోజున రైస్ మిల్ లో పనిచేసే బీహార్ కూలి వల్ల అత్యాచారానికి గురైన బాధిత మహిళను స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పరామర్శించడం జరిగింది. బాధిత మహిళకు ధైర్యం చెప్పి,ప్రభుత్వం నుండి వచ్చే బెనిఫిట్స్ కల్పిస్తామని చెప్పడం జరిగింది.డి. ఆర్. ఓ లోకల్ బాడీస్ మధుసూదన్ కి,ఎస్,సి డెవలప్మెంట్ ఆఫీసర్ వెంకటేష్ కి తొందరగా వచ్చేటట్లు చూడమని చెప్పడం జరిగింది. నిందితుడిని పట్టుకోవడంలో విశేష కృషిచేసిన ఏఎస్పి చైతన్య రెడ్డి ని రూరల్ సిఐ రామన్ ను శాలువాతో సన్మానం చేయడం జరిగింది.. బాధిత మహిళ విషయం గురించి సమాచారం ఇవ్వగానే వచ్చిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ని శాలువాతో సన్మానం చేసిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బట్టెంకి బాల్ రాజు,,జిల్లా ఉపాధ్యక్షులు తమ్మడి స్వామి,తమ్మడి రాజు,ఏం, ఆర్. పి. ఎస్. మాజీ రాష్ట్ర కార్యదర్శి బట్ట వెంకట్ రాములు ఇందులో సఖి సెంటర్ మేడమ్స్,డి బి ఎఫ్ శంకర్ మెంబర్,మాదిగ రాజకీయ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.భాగయ్య, జిల్లా అధ్యక్షులు చిట్యాల సాయిలు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మాచారెడ్డి మండల అధ్యక్షులు మారుపాక లక్ష్మి రాజం, కొత్తపల్లి మల్లయ్య, రాజు,రాములు, రమేష్,సంపత్ మొదలగువారు పాల్గొన్నారు.



# డ్రంకన్ డ్రైవ్ లో పట్టుబడిన 14 మందికిజైలు శిక్షలు జరిమానా 57 మందికి జరిమానాలు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదు తస్మాత్ జాగ్రత్త. వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్. ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఐపీఎస్ ఆదేశాల మేరకు 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించగా 71మంది మందు బాబులు పట్టుబడగా వారిని వేములవాడ పోలీసులు శనివారం రోజున కోర్టులో ప్రవేశపెట్టగా 14 మంది మందు బాబులకు జైలు శిక్షలు, జరిమానాలు,57 మందికి జరిమానాలు విధిస్తు వేములవాడ మేజిస్ట్రేట్ జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపార జైలు శిక్ష, జారిన పడిన వారి వివరాలు 10 మందికి రెండు రోజుల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రెండు వేల రూపాయలు జరిమానా ఇద్దరికి మూడు రోజుల జైలు శిక్ష,2500 రూపాయల జరిమాన..ఇద్దరికి మూడు రోజుల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రెండు వేల రూపాయల జరిమన..

449 మందికి ఒక్కొక్కరికి 1500 రూపాయల జరిమానా.

**508 మందికి ఒక్కొక్కరికి 2500 రూపాయల జరిమాన.**

వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో డ్రంక్ అండ్ డ్రైవ్ లోపట్టుబడిన మందు బాబులకు పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించి వారితో ఇంకెప్పుడు మద్యం సేవించి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేపించారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రతి



రోజు పట్టణ ప్పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు వాహన తనిఖీలు నిర్వహించాడం జరిగుతుందని, మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతు పట్టుబడిన వారికి వారి తల్లితండ్రులు, లేదా కుటుంబ పెద్దల సమక్షంలో కౌన్సెల్లింగ్ ఇవ్వడం జరిగుతుందని అన్నారు మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే భవిష్యత్తులో వచ్చే ఉద్యోగ అవకాశాలు కానీ, ఉపాధి అవకాశలకు పోలీస్ వెరైఫికేషన్ సమయంలో ఇబ్బందులు కలుగుతయని, ట్రాఫిక్ రోడ్ భద్రత నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# కాంగ్రెస్ హత్యా రాజకీయాలను ఖండించండి

- సిపిఎం కామారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఖమ్మం జిల్లాలో సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు సామినేని రామారావు ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలిసిపిఎం కామారెడ్డి జిల్లా కమిటీ డిమాండ్.కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాల తో ప్రజా ఉద్యమాలను ఆపలేరనీ ఖమ్మం జిల్లా లో సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు సామినేని రామారావు హత్య ఘటన అత్యంత ఆందోళన కలిగించే విధంగా ఉందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. కార్యాలయంలో వారి మృతి కి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ సమావేశంలో మాట్లాడారు. అనేక ప్రజా ఉద్యమాలకు రైతాంగ ఉద్యమాలకు నాయకత్వం వహించిన రామారావు ఖమ్మం జిల్లా చింతకాని మండలం పాతర్లపాడు గ్రామాల్లో నిన్న తెల్లవారుజామున కాంగ్రెస్ మూకల కిరాయి గుండాలు అత్యంత కిరాతకంగా చంపారు. సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శిగా పార్టీ జిల్లా కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు .పాతర్లపాడు గ్రామ పంచాయతీ ప్రెసిడెంట్ గా రెండు సార్లు ప్రజాప్రతినిధిగా పనిచేశారు గ్రామంలో రాజకీయంగా సిపిఎం ను ఎదుర్కోలేని కాంగ్రెస్ గుండాలు కిరాయి గుండాలతో చ%శీ%పించారనీ సౌమ్యుడు ప్రజలలో కలిసి పోయే మనిషిగా పేరు ఉండి అనేక ఉద్యమాలు రైతు వ్యవసాయ కార్మిక సంఘాలు ఉమ్మడిగా నిర్వహించిన సందర్భంలో అంకితభావంతో పనిచేశారని చెప్పారు. వారి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు..ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్, మోతిరం, కొత్త నర్సింలు జిల్లా కమిటీ సభ్యులు రేణుక, ముదాం అరుణ్ లు ఉన్నారు.



# అకాల వర్షాలకు తడిసిన ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని బీజేపీ డిమాండ్

జిల్లా అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించిన బీజేపీ నేతలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో అకాల వర్షాల కారణంగా తడిసిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ బీజేపీ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శులు సిరికొండ శ్రీనివాస్ మరియు పొన్నాల తిరుపతిరెడ్డి ఇవాళ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్‌కు వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో వారు పేర్కొన్న విషయాల ప్రకారం ఇటీవల జిల్లాలో కురిసిన అకాల వర్షాల కారణంగా రైతులు భారీగా నష్టపోయారని తెలిపారు. వరి ధాన్యం కుప్పలు పూర్తిగా తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు ఉచితంగా టార్పాలిన్ కవర్లు పంపిణీ చేయాలని వారు కోరారు అదేవిధంగా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసే సమయంలో తేమ శాతం నిబంధనలు లేకుండా వెంటనే కొనుగోలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేస్తేనే రైతులకు నష్టం జరగకుండా చూడవచ్చని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మాజీ ఉప సర్పంచ్ చిర్రం తిరుపతి, మేడిశెట్టి బాలయ్య, రాజు తదితర బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని, ధాన్యం కొనుగోలులో జాప్యం లేకుండా చూడాలని వారు అదనపు కలెక్టర్‌ను కోరారు



# వారణాశిలో (కాశి) ఘనంగా శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణోత్సవం

పరాశర వైదిక ఆగమ శాస్త్రవేడ పరిషత్ (3) హైదరాబాద్ ప్రకారము

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానం తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ఉత్తర్వుల మేరకు పవిత్ర వారణాశి క్షేత్రంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు వేదమంత్రోచ్చారణల నడుమ సాంప్రదాయ సంగీత సప్తస్వరాలతో భక్తుల మనసులను పరవశింపజేసింది. శివపార్వతి దివ్య వివాహాన్ని స్మరించుకునే ఈ మహోత్సవం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించింది ఈ కార్యక్రమం వేములవాడ ఆలయ ప్రతిష్ఠను, తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని దేశవ్యాప్తంగా ప్రతిష్ఠించిందనిఈ కార్యక్రమంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఈ ఓ రమాదేవి అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఏఈఓ బ్రహ్మన్న శ్రీనివాస్ పర్యవేక్షకులు శ్రీనివాస్ సీనియర్ అసిస్టెంట్ ఉన్నారం భాస్కర్ స్థానాచారి ఇన్‌చార్జ్ నమిలికొండ ఉమేష్ ఆలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.?



# వేములవాడ రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు తేది 22 అక్టోబర్ (బుధవారం) నుండి తేది 20 నవంబర్ (గురువారం) వరకు సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి ఈ సందర్భంగా శనివారం సాయంత్రం 11వ రోజు భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు ఏఈఓ లు శ్రావణ్ కుమార్ అశోక్ కుమార్ భీమేశ్వర స్వామి ఆలయ దేవాలయంలో సేవా సమితి సభ్యులు భక్తి గీతాలు భజనలతో భక్తులను అలరించారు కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమం ప్రతి రోజూ సాయంత్రం 6:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు సుహాసినీల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుహాసినీలకు ఆలయ అర్చకులు మరియు ఆలయ ఉద్యోగులు చేతుల మీదుగా వాయనం పసుపు కుంకుమ అక్షింతలు గాజులు స్వామివారి ఫోటోను అందజేయడం జరిగినది ఈ కార్యక్రమం లో సీనియర్ అసిస్టెంట్ గౌతమ్ జూనియర్ అసిస్టెంట్ కూరగాయల శ్రీనివాస్ సింహ చారి ఆలయ అర్చకులు వేద పండితులు ఆలయ ఉద్యోగులు ఉన్నారు

# ప్రజలను దూసుకుపోతున్న బిఆర్ఎస్ నాయకులు:

మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి.**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో దూసుకుపోతున్న టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఈ కార్యక్రమంలో యువ నాయకులు వంశీ గౌడ్ పలువురు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు వంశీ గౌడ్ మాట్లాడుతూ దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలే విజయానికి సోపానాలు అని తెలియజేశారు.



# అదానికి ఏజెంట్లుగా మారుతున్న ఐఏఎస్ లు!??

## ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి

దేవరాపల్లి /చీడికాడ
నీలగిరి వార్తా ప్రతినిధి.

ఐ ఎ ఎస్ లు చదువు కుని అదాని నవ యుగ కంపెనీలకు ఏజెంట్లుగా వ్యహరించడం ఆది వాసీలను కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టాలని చూడటం అత్యంత దుర్మార్గపు చర్యని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలో హైడ్రో పవర్ ప్లాంట్లు ఒప్పందాలకు సంబంధించిన జిఒ నెంబర్లు 2, 13, 51 లను రద్దు చేయాలని గత కొంత కాలంగా పోరాడుతున్న ఆదివాసీలకు అవ గాహన లేక పోవడంతో ఉద్యమాలు చేస్తున్నారని ప్రాజెక్టులు వల్ల ఆదివాసిలకు గిరిజనులకు నష్టం జరగదని 4,500 మందికి పత్యేక్షంగా ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు కలుగు తాయని కంపెనీ ద్వారా నష్ట పోయిన వారికి అంగన్వాడీ బిల్డింగ్ లు కమ్యూనిటీ హాల్స్ రోడ్లు,ఇల్లులు పోయిన వారికి పున రావాసం క్రింద 8 లక్షలు వరకు పరిహారం ఇస్తారని అదాని నవయుగ కంపెనీలు ఎజెంటు లాగ! అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడటం హాస్య స్పదంగా ఉందన్నారు ఎక్కడైనా ఐఎఎస్ హెూదాలో ఉన్న కలెక్టర్లు ప్రజలు మనోభావాలను అర్థం చేసుకుని వాస్తవ పరిస్థితులను ప్రభుత్వానికి నివేదిక పంపించి మెజార్టీ ప్రజలకు న్యాయం చేయాలని చూడాలి తప్ప జీవ నోపాధి కోసం తమ మనుగడ కోసం ఉద్య మాలు చేస్తున్న ఆదివాసీ గిరిజనులకు అవ గాహన లెదని అర్థం చేసు కోవడం లేదని అబద్ధపు మాటలతో గిరిజనులకు మాయమాటలు చేప్పి కంపినీలకు అనుకూలంగా ఒప్పించడం కోసం పూనుకోవడం విడ్డూరంగా ఉందన్నారు అనిచి వేత ఎక్కడ ఉంటే తిరుగు బాటు అక్కడ ఉంటుందని ఆదివాసీలకు ఉద్యమాలు కోత్తెమి కాదని కలెక్టర్ గుర్తించాలని పేర్కొన్నారు,హైడ్రో పవర్ ప్రాజెక్టుల వల్ల ఆదివాసీ గ్రామాలు, భూములు,అడవులు పర్యవరణం సహజ వనరులు నష్ట పోవని కలెక్టరే గిరిజనులు ఉద్య మాన్ని తప్పు దోవ పట్టించె విధంగా ప్రచారం చేయడం అత్యంత దుర్మార్గ మన్నారు,దీన్ని ప్రజాస్వామ్య వాదు ప్రజాసం ఘాలు స్వచ్ఛంద సంస్థలు తీవ్రంగా ఖండించాలని కోరారు. పెదకోట రైవాడ కు విద్యుత్ ఉత్పత్తి పెంచు కోవడానికి ఇచ్చిన జీవో నెంబరు 51 రైవాడ ప్రాజెక్టుకు పూర్తిగా క్యాచ్ మెంట్ ఎరియాలో ఉందని ఈ జివో వల్ల వేలాది ఎకారాలు పంట భూములు లక్ష లాది మంది విశాఖ త్రాగు నీటి అవసారాలకు నష్టం వస్తుందని కలెక్టర్ కు తెలుసా! అని ప్రశ్నించారు? చిట్టం వలస,గుజ్జెలి వద్ద హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణాలతో నాలుగు మండలాల పరిధిలోని 15 పంచాయతీల్లో 145 ఆది వాసీ గ్రామాలు జల సమాధి అవుతాయని,గిరిజనులు అందోన చేందుతున్నారని తెలిపారు, వేలాది ఎకారాలకు సాగునీరు లక్షలాది మందికి త్రాగునీరు అందిస్తున్న రైవాడ క్యాచ్ మెంట్ ఎరియాలో హైడ్రోపవర్ ప్రాజెక్టులకు ఎలా అనుమతులు ఇస్తారని రైతులు అందోన చేందు తుంటే ఈప్రాజెక్టులతో ఉపాధి వస్తుందని ఉద్యోగాలు వస్తాయని నమ్మించాలని చూడటం దారుణ మన్నారు,కలెక్టర్ గారు గిరిజన చట్టాలకు గిరిజనులకు రక్షకునిగా ఉండాలి తప్ప నవయుగ, అదాని ప్రైవేటు సంస్థలకు సేవకునిగా ఉండ రాదని



ఆదివాసీలను గిరిజనుల ను ఒప్పించే కంటే అదాని నవయుగ కంపెనీలు యాజమాన్యంను ఒప్పించి గిరిజనుకు నష్టం కలుగకుండా వెనుకకు పంపాలని చూస్తే కలెక్టర్ కి గౌరవం దక్కుందని తెలిపారు. గిరిజనులు మనో భావాలను అర్థం చేసు కోని వాస్తవ పరిస్థితులను ప్రభుత్వానికి వివ రించాలని తక్షణమే ఏజెన్సీలో హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణానికి ఇచ్చిన జిఒలతో పాటు పెదకోట రైవాడ క్యాచ్ మెంట్ ఎరియాలో ఇచ్చిన జివో నెంబరు 51 ని తక్షణమే రద్దు చేయాలని వెంకన్న డిమాండ్ చేసారు.

# యూనిటీ ఫర్ చారిటీ ట్రస్ట్ పాల డబ్బాలు పంపిణీ

. డుంబ్రిగూడ: నీలగిరి వార్త ( ప్రతినిధి)




తల్లి చనిపోయిన పసికందుకు 24 నెలలు నిండిన్నంత వరకు అముల్ పాలపొడి డబ్బాలు అందిస్తామని యూనిట్ ఫర్ చారిట ట్రస్ట్ చైర్మన్ నీలి. ఆదిత్య తెలిపారు. మండలంలోని సొవ్వ పంచాయతీ కరకవలస గ్రామం, కు చెందిన తాంగుల మొద్దు పెంచుకుంటున్న పాపకు అమూల్ పాల డబ్బాలు ట్రస్ట్ సభ్యులు జోష్ ఫీన్ మరియు డాక్టర్ నీలి. నారయణ రావు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు యూనిటీ ఫర్ చారిటీ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# బగ్గుమన్న కూటమి విభేదాలు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలో కూటమి నాయకులు మధ్య మరోసారి విభేదాలు భగ్గుమన్నాయి.తుఫాను నేపథ్యంలో పునరావాస కేంద్రాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడానికి వచ్చిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావును మిత్రపక్షులైన జనసేన, బిజెపి కార్యకర్తలు మండలంలోకి వచ్చినప్పుడు మాకెందుకు సమాచారం ఇవ్వలేదని శాసనసభ్యులను అడిగారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూలి ఇరుపార్టీల మండల అధ్యక్షులకు సమాచారం ఇచ్చామని వారు మీకు చెప్పకపోతే ఎలా అని తిరిగి ప్రశ్నించారు.మీ వల్ల కాకపోతే చెప్పండి నేనే మీ అధిష్టానాలతో మాట్లాడుతానని అన్నారు. జనసేన నాయకులు చెవ్వూరి బంగార్రాజు మాట్లాడుతూ.. శాసనసభ్యులు మండలంలో పర్యటించినప్పుడు జనసేన నాయకులకు తెలియడం లేదని తుఫాను కారణంగా పర్యటించినప్పుడు జనసేన నాయకులు కు ఎవరికీ తెలియపరచలేదని అన్నారు.



# తర్లుపాడు మండలంలో కోటి సంతకాల సేకరణ

మార్కాపురం నవంబర్ 01. నీలగిరి వార్తా ప్రతినిధి.

మెడికల్ కళాశాలల ప్రైవేటికరణను నిరసిస్తూ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని తర్లుపాడు మండలంలోని చెన్నారెడ్డిపల్లి, జగన్నాధపురం, తుమ్మల చెరువు గ్రామాలలో శనివారం ముమ్మరంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైయస్సార్సీపి నియోజకవర్గ ఇన్చార్జ్ అన్నా రాంబాబు, వైఎస్సార్ సీపీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ వెన్నా హనుమారెడ్డి, తర్లుపాడు జెడ్,పి.టి.సి వెన్నా ఇందిరా, ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి పాలుగున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రైవేట్ పరం చేయడం వల్ల ప్రజలకు జరిగే నష్టాలను వివరించి కోటి సంతకాల సేకరణ ఆవశ్యకతను ప్రజలకు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో 17 మెడికల్ కళాశాలలను తీసుకొచ్చి పేద విద్యార్థులకు వైద్య విద్య కల సాకారం దిశగా కృషి చేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటికరణ చేయడం ద్వారా పేద విద్యార్థులకు వైద్య విద్య దూరమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఎక్కడికి వెళ్లినా మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ దిశగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలు వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణలో ఉత్సాహంగా పాల్గొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లుపడు వైసిపి మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, సర్పంచ్ సుబ్బులు, ఎంపీటీసీ వెంకటయ్య, వెంకంటి రామిరెడ్డి, మండలంలోని పలు సర్పంచులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాలుగున్నారు.




# సీఎం నుండి ప్రశంసా పత్రం పొందిన ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

కొవ్వూరు నియోజకవర్గం లో మొంథా తుపానులో విశేష సేవలు అందించిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావుకు ఉండవల్లి లోని సిఎం క్యాంప్ కార్యాలయంలో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా సైక్లోన్ మొంథా ఫైటర్లుగా మెమొంటోలను అందుకున్నరు కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు గత 26 తేదీ మొంథా తుపాను హెచ్చరికల దగ్గర నుండి నియోజకవర్గ ప్రజలకు హెచ్చరిస్తూ.. అధికారులను అప్రమత్తం చేస్తూ . ప్రజా క్షేత్రంలో వుంటూ తుఫాను ప్రభావంతో ఏర్పడిన వరదలు, ముఖ్యంగా పొలాల్లో నీరు నిలిచి రైతులను కలుస్తూ.. అలా నిలిచిన నీటిని కనిపెట్టి వెంటనే దారి మళ్లించాలని ఆదేశాలిస్తూ.. నందమూరు, పసివేదల రోడ్డు పూడిక తీయించి నీటిని నిలవకుండా చూస్తూ.. విద్యుత్ అంతరాయం లేకుండా అధికారులు ఆదేశించి ప్రతిరోజూ నేతలు, అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో తిరుగుతూ రైతులను కలిసి జరిగిన నష్టాన్ని తెలుసుకున్నారు.. అన్నదాతలకు ధైర్యం చెప్పారు.. నియోజకవర్గంలో ఎక్కడ కూడా సమస్యలు లేకుండా.. వరద ప్రభావిత ప్రాంతాలను గుర్తించి వారిని పునరావాస కేంద్రాలలో వుంచి ఆర్డీవో ఎమ్మార్వో ఎంపీడీవో ,లు, ప్రభుత్వ అధికారులతో, కూటమి నాయకులతో కలిసి నియోజకవర్గం రాత్రి వరకు ప్రజా క్షేత్రంలో వున్నారు. విపత్తులో ఉత్తమ సేవలు సైక్లోన్ మొంథా ఫైటర్లుగా గౌరవిస్తూ సర్టిఫికెట్లు , మెమొంటోలను అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా కొవ్వూరు నియోజకవర్గం కూటమి నాయకులు శాసనసభ్యులకు అభినందనలు తెలియజేశారు.




# వసతి గృహాన్ని తనిఖీ చేసిన అదనపు జిల్లా జడ్జి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు జిల్లా కోర్ట్ ఆదేశాల మేరకు మండల న్యాయ సేవ సంస్థల అద్వర్యం లో చైర్పర్సన్ మరియు 9వ అదనపు జిల్లాజడ్జి ఎం.అనురాధ శనివారం కొవ్వూరు లో బి.సి.బాలికల వసతి గృహాన్ని ఆకస్మితక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ లో వసతి సదుపాయాలు సక్రమ%శీ%గ ఉన్నాయా అని బాలికలను అడిగారు. ఆహార పదార్దాలు మంచినీటి సౌకార్యాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె బాలికలతో మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువు కోవాలని ఉన్నత శిఖరాలను అది రోహించాలని అన్నారు. హాస్టల్ ను శుభ్రం గా వుంచు కోవడం వాళ్ళ అనారోగ్య సమస్యలు దరి చేరవని అన్నారు.




# క్రీడలు మానసిక ఉల్లాసాన్నిస్తాయి...

క్రీడారంగంలో గెలుపోటములు సహజం..సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య

మంత్రాలయం,నీలగిరి వార్త నవంబర్ 1.11.2025

మంత్రాలయం:క్రీడారంగంలో గెలుపోటములను సహజం మంత్రాలయం సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య అన్నారు.దీపావళి పండుగ సందర్భంగా ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు హెలిప్యాడ్ మైదానంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలను నిర్వహించిన విషయం అందరికీ తెలిసిందే. ఈ పోటీల్లో గెలుపొందిన విన్నర్ జట్టు ఎమ్మిగనూరు 11 టీం కి 30 వేల నగదు, రన్నర్ జట్టుగా నిలిచిన మంత్రాలయం సుశమీంద్ర 11 కి రూ 20 వేల రూపాయల నగదును ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య వైస్సార్సీపీ నాయకులు మారెప్ప చేతుల మీదుగా క్రీడాకారులకు అందజేశారు. అంతకు ముందు ఆర్గనైజర్ బాలరాజు, క్రీడాకారులు ఇరువురికి పూలమాలలు వేసి శాలువ కప్పి సన్మానించారు.



# ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీలి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి



కొవ్వూరు : కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామంలో లో శనివారం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు కూటమి నాయకులతో కలిసి లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అర్హులైన అందరికీ ఒకటో తారీఖున పెన్షన్ పంపిణీ చేస్తున్నామని ప్రతి కుటుంబం ఆనందంగా సంతోషంగా ఉండాలని కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు జొన్న బాలకృష్ణ కొప్పాక విజయ్ కుమార్ వార్డ్ నెంబర్ బొల్లా నాగరాజు సిరి బొమ్మల నరేష్ కోమటి కృష్ణంరాజు పెరుగు పోతురాజు మడిచర్ల నాగరాజు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన టిడిపి నాయకులు

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు మురమళ్ళ సత్యనారాయణమూర్తి, కెవికె రంగారావు పెండ్యాల అప్పారావు, గెడ్డం వీర్రాజు ,బెల్లంకొండ వెంకట రామారావు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు లను శనివారం ఉదయం నుండి పంపిణీ చేశారు. దొమ్మేరు గ్రామంలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు లబ్ధిదారులతో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదలకు సకాలంలోపెన్షన్లు అందేలా చేస్తున్నారని ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నారని తెలిపారు.



# మెడికల్ కాలేజీ ప్రైవేటు పరం నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి

వైఎస్ఆర్సీపీ మండల అధ్యక్షుడు, పాంగి పరశురాం.

డుంబ్రిగూడ: నీలగిరి వార్త (ప్రతినిధి)

వైద్య మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని వైసీపీ మండల అధ్యక్షుడు పి పరశురాం డిమాండ్ చేశారు. అరకు ఎమ్మెల్యేరేగం.మత్స్యలింగం ఆదేశాల మేరకు శనివారం మండలంలోని కంద్రుం గ్రామ పంచాయితీలో స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులతో కలిసి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వైద్య విద్యతో రాజకీయం చేస్తున్న కూటమి ప్రభుత్వం, ప్రజా డబ్బుతో నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటు చేతుల్లోకి అప్పగించడం ప్రజాహిత విరుద్ధమన్నారు. గత వైయస్ఆర్సీపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 17 కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలలు స్థాపించాలనే చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని, ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కాలేజ్ ఉండాలనే వైయస్ఆర్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రివైయస్ జగన్ మోహన్ రెడ్డి సంకల్పం సాధరణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం..కానీ నేడు చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఆ లక్ష్యాన్ని తారుమారు చేస్తూ, ప్రజల కలల ప్రాజెక్టును ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి అందిస్తోంది. ఇది రాష్ట్ర ప్రజలను మోసం చేసినట్టే అని ఆయన విమర్శించారు. మన గిరిజన ప్రాంతమైన అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైన పాడేరులో మెరుగైన వైద్య సేవల కోసం ఒక మెడికల్ కళాశాలను మంజూరు చేసి ప్రారంభించారని, దీన్ని చంద్రబాబు కూటమి ప్రభుత్వం ప్రైవేటు పరం చేయాలని చూడడం ఎంతవరకూ సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు కిముడు హరిలి,వైస్ ఎంపిపి శెట్టి ఆనందరావుపంచాయితీ అధ్యక్షుడు పాంగి శోభన్ బాబు ?



# ఆదిసాయికుమార్ శంబాల ట్రైలర్ విడుదల

ఆది సాయికుమార్ కథానాయకుడిగా నటిస్తోన్న చిత్రం 'శంబాల'. మిస్టికల్ థ్రిల్లర్‌గా.. యుగంధర్ ముని దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. అర్చన అయ్యర్, శ్వాసిక, రవివర్మ, మధునందన్, శివ కార్తీక్ ముఖ్యపాత్రల్ని పోషించారు. డిసెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని ట్రైలర్‌ను ప్రభాస్ విడుదల చేశారు. పరమశివుడికి, అసురుడికి మధ్య జరిగిన యుద్ధమే ఈ కథకు మూలం అంటూ సాయికుమార్ వాయిస్‌తో ట్రైలర్ ప్రారంభమైంది. ఇది సైన్స్ ఊహకు అందనిది అనే డైలాగులు ఆసక్తి కలిగిస్తున్నాయి.




# విడుదలకు రెడీగా ఆంధ్ర కింగ్ తాలూకా

ఈ నెలాఖరున 'ఆంధ్ర కింగ్ తాలూకా' చిత్రంతో థియేటర్లలో సందడి చేయనున్నారు కథానాయకుడు రామ్ పోతినేని. ఆయన.. భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన ఈ సినిమాని పి. మహేశ్‌బాబు తెరకెక్కించారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. ఉపేంద్ర కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రంలోని చిన్ని గుండెలో అంటూ సాగే మెలోడీ గీతాన్ని శుక్రవారం విడుదల చేశారు. ఈ పాటకు వివేక్ - మెర్విన్ స్వరాలు సమకూర్చగా.. కృష్ణకాంత్ సాహిత్యమందించారు. మెర్విన్ సోలమన్, సత్య యామిని ఆలపించారు. ఈ పాటలో రామ్ - భాగ్యశ్రీల కెమిస్ట్రీ ఆకర్షణగా నిలిచింది. వినూత్నమైన రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ముస్తాబైన ఈ సినిమా ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉంది. దీన్ని ఈ నెల 28న విడుదల చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే దానికి ఒకరోజు ముందుగానే ఈ నెల 27న తెరపైకి తీసుకొచ్చేందుకు నిర్మాతలు నిర్ణయించినట్లు సమాచారం. త్వరలో దీనిపై స్పష్టత రానుంది.




# సల్మాన్‌తో దిల్‌రాజ్ మూవీ?



టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు మరోసారి భారీ స్థాయిలో సత్తా చాటేందుకు సిద్ధమవుతున్నారు. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌తో పాటు దిల్ రాజు డ్రీమ్స్ అనే కొత్త విభాగం ద్వారా యంగ్ టాలెంట్‌కి అవకాశాలు కల్పిస్తూ బిజీగా ఉన్నారు. ఇటీవల 'గేమ్ ఛేంజర్' ,'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన దిల్ రాజు, ఇప్పుడు మరోసారి ప్యాన్-ఇండియా స్థాయిలో ప్రాజెక్ట్‌లు సిద్ధం చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు టాలీవుడ్ టాప్ డైరెక్టర్ వంశీ పైడిపల్లి దర్శకత్వం వహించనున్నారని వినికిడి. వీరిద్దరి కాంబినేషన్‌లో క్లాస్ టచ్‌తో కూడిన మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ రూపుదిద్దుకోనుందని టాక్. ఇప్పటికే సల్మాన్ ఖాన్ స్క్రిప్ట్‌ను విని గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, షూటింగ్ వచ్చే ఏడాది ప్రారంభం కానుందని సమాచారం. ఈ చిత్రానికి సంబంధించిన నటీనటుల ఎంపిక, టెక్నీషియన్ల వివరాలు త్వరలో అధికారికంగా ప్రకటించనున్నారు. ఇక సల్మాన్ రెమ్యునరేషన్ విషయానికి వస్తే .. ఈసారి లాభాల్లో వాటా తీసుకోవడానికి అంగీకరించారని వార్తలు వస్తున్నాయి. దిల్ రాజు ఈ ప్రాజెక్ట్‌ను భారీ బ్జడెట్‌తో నిర్మించాలనుకుంటున్నారని, సినిమాని ప్యాన్-ఇండియా లెవెల్‌లో విడుదల చేయాలనే లక్ష్యంతో ఉన్నారని టాక్. గతంలో 'హిట్', 'జెర్సీ' వంటి సక్సెస్‌ఫుల్ రీమేక్‌లతో బాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్న దిల్ రాజు, ఇప్పుడు సల్మాన్ ఖాన్‌తో కలిసి మళ్లీ బాలీవుడ్ మార్కెట్‌లో తన ముద్ర వేయడానికి రెడీ అవుతున్నారు.



# పెద్ది మూవీలో జాన్వీ లుక్స్ అదుర్స్

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'పెద్ది' చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగు తోంది. ప్రస్తుతం శ్రీలంకలో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు మేకర్స్. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి కథానాయికగా నటిస్తున్న బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ఫస్ట్ లుక్‌ని చిత్రబృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో జాన్వీ అచ్చియమ్మాఅనే పాత్రలో కనిపించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇందులో జాన్వీ క్రికెట్ కామెంటేటర్‌గా కనిపించనుంది. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా వచ్చే మార్చి 27న విడుదల కానుంది. ' ఆయన టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రాన్ని బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ కథానాయిక. శివ రాజ్‌కుమార్, దివ్యేందు శర్మ, జగపతిబాబు కీలక పాత్రలు పోషిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా నుంచి తొలి పాట వినిపించేందుకు చిత్ర బృందం సిద్ధమవుతోంది. ఈ నెల 8న రామోజీ ఫిల్మ్ సిటీలో జరగనున్న ఏఆర్ రెహమాన్ లైవ్ కాన్సర్ట్‌లోనే ఈ చిత్ర తొలి గీతాన్ని వినిపిచేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు దర్శకుడు బుచ్చిబాబు సామాజిక మాధ్యమాల వేదికగా సంకేతాలు అందించారు. ఆటలతో ముడిపడి ఉన్న బలమైన భావోద్వేగాలు నిండిన కథతో ఈ సినిమా ముస్తాబవుతోంది. దీనికి రెహమాన్ సంగీతమందిస్తుండగా.. రత్నవేలు ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు. బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రతిష్ఠాత్మక చిత్రంలో రామ్ చరణ్‌తో పాటు కన్నడ స్టార్ శివ రాజ్‌కుమార్, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. వృద్ధి సినిమాస్ సమర్పణలో సుకుమార్ రైటింగ్స్, మైత్రీ మూవీ మేకర్స్, టీ-సిరీస్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.




# రోషన్ నటించిన ఛాంపియన్ టీజర్ విడుదల

నటుడు శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా ప్రదీప్ అద్వైతం తెరకెక్కిస్తున్న చిత్రం 'ఛాంపియన్' స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్, కాన్సెప్ట్ ఫిల్మ్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. స్పోర్ట్స్ నేపథ్యంలో సాగనున్న ఈ సినిమాలో రోషన్ ఫుట్‌బాల్ ఆటగాడిగా కనిపిస్తున్నారు. పీరియాడిక్ స్పోర్ట్స్ డ్రామా 'ఛాంపియన్' టీజర్ విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. జాతీయ అవార్డు గ్రహీత ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన రోషన్, అనస్వర రాజన్ ఫస్ట్ లుక్ పోస్టర్స్, గ్లింప్స్ మంచి హైప్ క్రియేట్ చేయగా, తాజాగా రిలీజైన టీజర్ సినిమా స్థాయిని పెంచింది. 'ఛాంపియన్' కథ స్వాతంత్ర్యానికి ముందు హైదరాబాద్‌లో నివసించే ఆర్మీ మాన్, ఫుట్‌బాలర్ అయిన మైఖేల్ సీ. విలియమ్స్ చుట్టూ తిరుగుతుంది. మైదానంలో ప్రత్యర్థులను సవాలు చేస్తూ తన ప్రతిభను ప్రదర్శించే ఈ యంగ్‌మ్యాన్‌కి ఇంగ్లండ్‌లో రాణి ఎలిజబెత్‌ను కలుసుకునే అవకాశం దక్కుతుంది. దేశం కోసం ఆడే అవకాశమొచ్చినా, అతని మనసు మాత్రం తన ప్రేయసి వద్దే ఉంటుంది. కానీ జీవితం అతనికి సవాళ్లు, భావోద్వేగాలు, యుద్ధం, ప్రేమ అన్నీ ఒకేసారి ఎదురుచూపిస్తుంది. ఫుట్‌బాలర్‌గా రోషన్ పూర్తిగా కొత్త లుక్‌లో కనిపించాడు. హైదరాబాదీ యాసలో హిందీ మిక్స్ చేసిన అతని డైలాగ్ డెలివరీ చాలా న్యాచురల్‌గా, క్యారెక్టర్‌కి తగినట్టుగా ఉంది. యాక్షన్ సన్నివేశాల్లో ఎనర్జీ, రొమాంటిక్ సీన్స్‌లో ఫినెస్, ఆత్మవిశ్వాసంతో కూడిన అటిట్యూడ్‌తో రోషన్ ఆకట్టుకున్నాడు. అనస్వర రాజన్ అందంగా కనిపించింది. వీరిద్దరి కెమిస్ట్రీ మనసుకు హత్తుకునేలా ఉంది. దర్శకుడు ప్రదీప్ అద్వైతం స్పోర్ట్స్, డ్రామా, యాక్షన్, రొమాన్స్, వార్ ? ఈ అన్ని ఎలిమెంట్స్‌ను అద్భుతమైన నారేషన్‌తో ఆకట్టుకున్నారు. సినిమాటోగ్రాఫర్ ఆర్. మధీ వండర్‌ఫుల్ విజువల్స్‌ను క్యాప్చర్ చేయగా, మిక్కీ జె. మేయర్ మ్యూజిక్ టెన్షన్, ఎమోషన్ రెండింటినీ అద్భుతంగా బ్లెండ్ చేశారు. 'ఛాంపియన్' టీజర్ హిస్టరీ, స్పోర్ట్స్ డ్రామా, లవ్ స్టోరీ, అద్భుతమైన కంటెంట్‌తో సినిమాపై అంచనాలను పెంచింది. ఈ చిత్రం డిసెంబర్ 25న క్రిస్మస్‌కు విడుదల కానుంది.




# కథ పాతదే అయినా..జాతర కొత్తది

## అభిమానులకు రవితేజ మాస్ జాతర



ఖాకీ కథలు రవితేజకు బాగా అచ్చొచ్చిన జానర్. 'క్రాక్', 'పవర్', 'విక్రమార్కుడు'.. ఇలా ఆయన కెరీర్‌లో పోలీస్ కథలతో కొట్టిన హిట్లు అనేకం. ఇప్పుడాయన 'మాస్ జాతర' కోసం రైల్వే పోలీస్‌గా మారారు. లక్ష్మణ్ భేరి (రవితేజ) నిజాయితీ గల రైల్వే పోలీస్. తన కళ్ల ఎదురుగా అన్యాయం జరిగితే.. అది తన పరిధిలోనిది కాకున్నా దాన్ని తన ఆధీనంలోకి తెచ్చుకుని మరీ న్యాయం చేసే ప్రయత్నం చేస్తుంటాడు. ఈ క్రమంలోనే వరంగల్‌లో పని చేసే సమయంలో ఓ మంత్రి కొడుక్కి తనదైన శైలిలో బుద్ధి చెప్తాడు. ఆ తర్వాత తను అల్లూరి జిల్లాలోని అడవివరం రైల్వే స్టేషన్‌కు ట్రాన్స్‌ఫర్ అవుతాడు. కొండల మధ్య ఉండే గిరిజన ప్రాంతాన్ని శివుడు (నవీన్ చంద్ర) శాసిస్తుంటాడు. ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లోని రైతులతో శీలావతి రకం గంజాయిని పండించి.. దాన్ని కోల్‌కతాకు స్మగ్లింగ్ చేస్తుంటాడు. లక్ష్మణ్ ఆ ఊర్లోకి అడుగు పెట్టడంతోనే శివుడికి ఎదురు వెళ్లడం మొదలు పెడతాడు. జిల్లా ఎస్పీ నుంచి మొదలు.. మొత్తం రాజకీయ వ్యవస్థ అండగా ఉన్న శివుడ్ని ఓ మామూలు రైల్వే ఎస్సై ఎలా అడ్డుకున్నాడు? అతని గంజాయి సామ్రాజ్యాన్ని ఎలా కూలదోశాడు?ఈ కథలో తులసి (శ్రీలీల), హనుమాన్ భేరి (రాజేంద్ర ప్రసాద్)ల పాత్రలకు ఉన్న ప్రాధాన్యత ఏంటి? అన్నది మిగిలిన కథ.కొత్త దర్శకులు అగ్రతారలతో జట్టు కట్టారంటే చాలు సినీప్రియుల్లో, అభిమానుల్లో ఓ నూతనోత్సాహం కనిపిస్తుంటుంది. తమ అభిమాన కథానాయకుడ్ని ఎంత కొత్తగా తెరపై చూపిస్తారు..? అతనితో ఎలాంటి వినూత్నమైన కథ చెప్పిస్తారనే ఆసక్తి అందరిలోనూ కనిపిస్తుంటుంది. ఈ అంచనాల్ని దృష్టిలో పెట్టుకునే దర్శకుడు భాను భోగవరపు దీంట్లో రవితేజ పాత్రను వింటేజ్ ఎనర్జీతో పవర్‌ఫుల్‌గా తెరపై ఆవిష్కరించారు. రవితేజ నుంచి కోరుకునే ఎంటర్‌టైన్‌మెంట్, మాస్ యాక్షన్ అంశాల్ని మేళవిస్తూనే ఆయన ఒకప్పటి బెంచ్ మార్క్ హిట్స్‌ను గుర్తు చేసుకునేలా కొన్ని హైమూమెంట్స్‌ను అందించే ప్రయత్నం చేశారు. అయితే కథలో కొత్తదనం కనిపించలేదు. రవితేజ ఇప్పటికే ఇలాంటి రొటీన్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చాలా చేసేశాడు కదా అని ప్రేక్షకుడికి అనిపిస్తుంది. రవితేజలోని హైఎనర్జీని రుచి చూపిస్తూ మంచి యాక్షన్ సీక్వెన్స్‌తో ఆయన పాత్రను తెరకు పరిచయం చేసిన తీరు ఆకట్టుకుంటుంది. ఆ వెంటనే తన కుటుంబ నేపథ్యాన్ని.. తాతతో ఉన్న అనుబంధాన్ని.. పెళ్లి కాకపోవడానికి వెనకున్న కారణాల్ని ఫన్నీగా చూపించే ప్రయత్నం చేశారు. శివుడిగా నవీన్‌చంద్ర విలనిజాన్ని.. తన గంజాయి స్మగ్లింగ్ దందాను పరిచయం చేస్తూ కథలో సంఘర్షణకు బీజం వేసిన విధానం ఫర్వాలేదనిపిస్తుంది. హీరో అడవివరంకి ట్రాన్స్‌ఫర్ అవడం.. అక్కడ తనకు శివుడి గ్యాంగ్‌కు మధ్య జరిగే చిన్నపాటి గొడవలతో కథ కాస్త వేగం పుంజుకుంటుంది. శివుడు గంజాయి స్మగ్లింగ్ కోసం రైల్వేని ఉపయోగించుకోవాలని నిర్ణయించుకోవడం.. దాన్ని అడ్డుకునేందుకు హీరో రంగంలోకి దిగడంతో అసలు కథ మొదలవుతుంది. ఈ క్రమంలో ఊరి ప్రజలతో హీరో చేసే యాక్షన్ సీక్వెన్స్ థ్రిల్ పంచుతుంది. హీరోని చంపేందుకు శివుడి మామ రంగంలోకి దిగడం.. ఈ క్రమంలో అడవిలో వాళ్ల మధ్య వచ్చే ఫైట్ సీక్వెన్స్ రోమాంచితంగా ఉంటుంది. శివుడి ఇంటికొచ్చి హీరో చేసే విధ్వంసం కూడా థ్రిల్ పంచుతుంది. ప్రీ క్లైమాక్స్‌లో రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్‌గా హనుమాన్ భేరి పాత్రలో రాజేంద్రప్రసాద్ చేసే యాక్షన్ హంగామా అలరిస్తుంది. ఈ సినిమాని పూర్తిగా రవితేజ తన భుజాలపై మోశారు. వింటేజ్ స్టైల్, శ్వాగ్, ఎనర్జీతో లక్ష్మణ్ భేరిగా తెరపై ఆయన చేసిన సందడి.. ఫైట్స్, పాటల్లో చూపించిన హుషారు.. తనదైన కామెడీ టైమింగ్.. అన్నీ ప్రేక్షకుల్ని అలరిస్తాయి. శ్రీలీల రవితేజతో కలిసి ఆమె వేసిన హుషారైన స్టెప్పులు మెప్పిస్తాయి. అభిమానులు మెచ్చేలా రవితేజను ఎనర్జిటిక్‌గా చూపించడంలో సఫలమయ్యారు.